## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:09 | గురువారం సెప్టెంబర్ 24,2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ప్రతి గడపకూ ఆరోగ్య సంరక్షణ..

# ఆయుష్మాన్ భారత్‌పై మోదీ

## ఆయుష్మాన్ భారత్‌కు 8 ఏళ్లు పూర్తి

- 60 కోట్ల మందికి రూ.5 లక్షల ఆరోగ్య రక్షణ
- ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య పథకంగా గుర్తింపు
- 48.54 కోట్ల ఆయుష్మాన్ కార్డుల జారీ
- 39 వేలకుపైగా ఆస్పత్రులు పథకంలో నమోదు
- రూ.2 లక్షల కోట్లకు పైగా వైద్య సేవలు
- సామాన్యులపై వైద్య ఖర్చుల భారం తగ్గించే లక్ష్యం
- 2018లో ఝార్ఖండ్‌లో పథకం ప్రారంభం
- ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థ బలోపేతానికి ప్రాధాన్యం



ఆరోగ్యవంతమైన సమాజం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన పథకం ఆయుష్మాన్ భారత్ . ఈ పథకం ప్రారంభమై ఎనిమిదేళ్లు పూర్తైన సందర్భంగా ప్రధాని మోదీ (గ్రవీ ఛీఖతీవఅంతీఖ వీశీఎఱ) సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ఆయుష్మాన్ భారత్ కింద 60 కోట్ల మంది లబ్ధిదారులు ఏడాదికి రూ.5 లక్షల ఆరోగ్య బీమా రక్షణను పొందుతున్నట్లు తెలిపారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య సంరక్షణ పథకంగా నిలిచిందని కొనియాడారు. ప్రతి గడపకూ ఆరోగ్య సంరక్షణ చేరుతుండడంతో.. క్షేత్రస్థాయిలో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ బలోపేతం అవుతోందన్నారు.

పేజ 2లో ▶



## సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను

# అరెస్ట్ చేయండి:

సర్ నిర్ణయాలను ఈసీ లో ఏకపక్షంగా తీసుకుంటున్నారంటూ జాతీయ మీడియాలో వచ్చిన కథనాలపై విపక్షాలు విమర్శలు గుప్పించాయి. దేశంలో ఎన్నికల ప్రక్రియను బలహీనపరిచిన ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశాయి. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా ఈసీని అడ్డుపెట్టుకుని ఓటు చోరీ చేస్తూ.. ఎన్నికల్లో గెలుస్తున్నారని ఆరోపించాయి. భాజపా, ఆర్ఎస్ఎస్, ఎన్నికల సంఘం కుమ్మక్కై దేశద్రోహానికి పాల్పడ్డాయని విమర్శించాయి.

2లో



## ఈసీల నియామకాలపై సుప్రీం ధర్మాసనంలో భిన్నాభిప్రాయాలు

- ఈసీల నియామకాలపై సుప్రీం ధర్మాసనంలో భిన్నాభిప్రాయాలు
- 2023 ఎన్నికల కమిషనర్ల నియామక చట్టంపై పిటిషన్
- సీజేఐ స్థానంలో కేంద్ర మంత్రిని చేర్చడంపై అభ్యంతరం
- ఈసీ స్వతంత్రత, తటస్థతపై జస్టిస్ దత్తా ఆందోళన
- చట్టం రాజ్యాంగ ప్రమాణాలను అందుకుంటుందా? అని ప్రశ్న
- విస్తృత ధర్మాసనానికి నివేదించాలన్న ప్రభుత్వ అభ్యర్థనను దత్తా తిరస్కరణ
- జస్టిస్ శర్మ విభేదం.. విస్తృత ధర్మాసనం అవసరమని అభిప్రాయం
- భిన్నాభిప్రాయాలతో అంశాన్ని సీజేఐ ఎదుట ఉంచాలని నిర్ణయం

2లో

## జూరాల ప్రాజెక్టుకు నీటి విడుదలకు కర్ణాటక అంగీకారం



2లో



## ఇంటి వద్దకే 'మీ సేవ'..

### సర్వీసు ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్: ఇంటి వద్దకే మీ సేవ సర్వీసులు పేరిట మీ సేవ డోర్ డెలివరీ సర్వీసెస్‌ను ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. హైదరాబాద్ ఆర్టీసీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దీనికి సంబంధించిన పోర్టల్‌ను శ్రీధర్‌బాబు లాంఛనంగా ప్రారంభించారు. 1100 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసినా లేదా మీసేవ పోర్టల్ ద్వారా స్లాట్‌ను బుక్‌చేసుకుంటే.. మీసేవ ఎగ్జిక్యూటివ్ ఇంటి వద్దకే వస్తారని పేర్కొన్నారు. ఇంటివద్దనే.. జనన లేదా మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ, కుల, నివాస సర్టిఫికెట్లు, ఈసీ కాపీలు, పోలీసు శాఖ సేవలు, ఐజీఆర్ఎస్ రిజిస్ట్రేషన్లు.. ఇలా 'మీ సేవ' ద్వారా అందించే అన్ని ముఖ్యమైన పౌర సేవలు అందిస్తారని మంత్రి వివరించారు.

# అల్పపీడనం ప్రభావంతో

# భారీ వర్షాలు..

## కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి

**రెడ్ అలర్ట్ జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



సెప్టెంబర్ 23: అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రెడ్ అలర్ట్ జారీ చేసిన జిల్లాల కలెక్టర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించి ముందస్తు సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, వాగులు, చెరువులు, వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని,

పేజ 2లో ▶

## తీరం దాటనున్న తీవ్ర వాయుగుండం.. తీర ప్రాంతాల్లో ఫ్లాష్ ఫ్లడ్స్



2లో






# ఎన్‌నినో వల్ల కాదు..

## కాంగ్‌నినో వల్లే కరెంట్ కోతలు: కేటీఆర్



హైదరాబాద్: కాంగ్రెస్ ఉంటే కరెంట్ ఉండదని గతంలో తాము చెప్పామని, ఇప్పుడు అదే జరుగుతోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌విమర్శించారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. 'కాంగ్రెస్ వచ్చింది.. కరెంట్ పోయింది' అంటూ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. "మా హయాంలో విద్యుత్ వ్యవస్థ చాలా అద్భుతంగా నడిచింది.

పేజ 2లో ▶

# సాంకేతికతను అందిపుచ్చుకునే బాధ్యత యువతరానిదే: చంద్రబాబు

## ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌కు 12 ఎకరాల కేటాయింపు

- రూ.60 వేల కోట్లతో రోడ్ల నిర్మాణం
- అమరావతికి స్పోర్ట్స్ సిటీ, విమానాశ్రయం
- హెల్త్‌కేర్ హబ్‌గా అమరావతి అభివృద్ధి
- క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్‌పై దృష్టి
- ఏఐ, డేటా సెంటర్లు, డీప్ టెక్నాలజీకి ప్రాధాన్యం
- 21 కంపెనీలు స్టార్టప్‌లతో ముందుకొచ్చాయి
- భవిష్యత్తు ఇన్నోవేషన్స్ రంగానిదే
- సాంకేతికతను అందిపుచ్చుకోవాలి: యువతకు చంద్రబాబు సూచన

2 లో



# సంపాదకీయం

## రాహులే మోదీ విజయ రహస్యం!

పావు శతాబ్ది క్రితం నాటి మాట. 2001 అక్టోబర్ 1న న్యూఢిల్లీలో ఉన్న నరేంద్రమోదీ ఫోన్ మోగింది. 'ఎక్కడున్నారు?' అని అడిగిన ప్రశ్న విని మోదీ చకితులయ్యారు. ఎందుకంటే ఆ స్వరం ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయిది. 'శ్మశానంలో ఉన్నాను' అని మోదీ జవాబిచ్చారు. వాజపేయి దిగ్భ్రాంతి చెందారు. 'అక్కడేం చేస్తున్నారు?' అని అడిగారు. 'నిన్న విమాన ప్రమాదంలో మరణించిన కాంగ్రెస్ నేత మాధవరావు సింధియాతో పాటు నా మిత్రుడు, ఫొటో జర్నలిస్టు గోపాల్ భిస్త్ కూడా మరణించాడు. అతడి అంత్యక్రియలకు వచ్చాను' అని మోదీ చెప్పారు. 'సరే, సాయంత్రం రండి..' అని వాజపేయి ఫోన్ పెట్టేశారు. సాయంత్రం తనను కలిసిన మోదీని చూడగానే వాజపేయి నవ్వుతూ 'ఢిల్లీలో పంజాబీ తిండి బాగా ఒంటబట్టినట్లుంది. మీకిక్కడ ఏమీ పనిలేదు. గుజరాత్‌కు వెళ్లి అక్కడ పనిచేసుకోండి' అని చెప్పారు. వాజపేయి ఏమంటున్నారో మోదీకి మొదట అర్థం కాలేదు. అప్పటికే ఆయన ఆరేళ్లుగా ఢిల్లీలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా వివిధ రాష్ట్రాల బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 'గుజరాత్‌లో ఏమి చేయాల్సి ఉంటుంది సార్' అని వాజపేయిని మోదీ అడిగారు. 'ఏం చేస్తారు? ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టాలి' అని అటల్జీ అన్నారు. మోదీ ఉబ్బితబ్బిబ్బయ్యారు. తనకు అంత పెద్ద బాధ్యత అప్పగిస్తారని ఆయన ఊహించలేదు. 'నేను ఇంతవరకూ అసెంబ్లీ ముఖమే చూడలేదు. ముఖ్యమంత్రి కార్యాలయంలోకి అడుగు పెట్టలేదు. ఆరేళ్లుగా అక్కడేం జరుగుతున్నదో నాకు తెలియదు' అని మోదీ అన్నారు. 'నేను కూడా మొదటిసారి ఢిల్లీ వచ్చినప్పుడు నాకిక్కడ ఎవరూ తెలియదు' అని వాజపేయి చమత్కరించారు.

మోదీ వెన్వెంటనే తనకు మార్గదర్శకుడైన లాల్‌కృష్ణ ఆడ్వాణీ ఇంటికి వెళ్లారు. 'అటల్జీ అంతా చెప్పారు కదా?' అని ఆయన అనేసరికి మోదీ ఆశ్చర్యపోయారు. తనను గుజరాత్ పంపాలన్న ఆలోచన వాజపేయి ఒక్కరిదే కాదని ఆయనకు అర్థమైంది. అప్పటి ఆరెస్సెస్, సర్ సంఘ్ చాలక్ సుదర్శన్, సంస్థాగత ప్రధాన కార్యదర్శి మదన్‌దాస్ దేవి, సీనియర్ నేత దత్తోపంత్ ఠేంగ్డీలతో చర్చించిన తర్వాతే తాను, వాజపేయి కలిసి నిర్ణయం తీసుకున్నామని మోదీకి ఆడ్వాణీ చెప్పారు. ఆ తరువాత అశోకా రోడ్‌లోని బీజేపీ కార్యాలయానికి మోదీ వెళ్లారు. అక్కడ విలేఖర్లతో మాట్లాడుతూ 'నేను మళ్లీ గుజరాత్‌లో అడుగుపెడుతున్నాను' అని మందహాసంతో చెప్పారు. పత్రికా గోష్ఠిని ముగిస్తూ ప్రతి ఒక్కరితో కరచాలనం చేశారు. అప్పట్లో ఆయనకు విలేఖర్లతో మంచి సంబంధాలు ఉండేవి. విలేఖర్ల సమావేశంలో మాట్లాడేందుకు ఇతర నేతలతో పోటీపడేవారు. ఆ తర్వాత అంత హాయిగా ఆయన మాట్లాడడాన్ని నేనెప్పుడూ చూడలేదు.

మోదీని ముఖ్యమంత్రిగా గుజరాత్ పంపాలని బీజేపీ అగ్రనేతలు నిర్ణయం తీసుకోవడానికి ముఖ్య కారణాలున్నాయి. గుజరాత్‌లో పార్టీ అగ్రనేతలు కేశుభాయి పటేల్, శంకర్‌సింగ్ వాఘేలాల మధ్య అంతర్గత చిచ్చు నేపథ్యంలో మోదీ 1995లో ఢిల్లీ రావాల్సి వచ్చింది. 1998 ఫిబ్రవరిలో జరిగిన శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో గుజరాత్‌లో పార్టీని గెలిపించేందుకు ఆయన విశేష కృషి చేశారు. మోదీ ప్రాధాన్యాన్ని గుర్తించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు కుశాభావు ఠాక్రే ఆయనను గోవిందాచార్య, వెంకయ్యనాయుడు, సుమిత్రా మహాజన్‌లతో పాటు పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. 2000లో బంగారు లక్ష్మణ్ అధ్యక్షుడైన తర్వాత కూడా మోదీని తన టీమ్‌లో కొనసాగించారు. ఈ మధ్య కాలంలో గుజరాత్‌లో పార్టీ పరిస్థితి బాగా బలహీనపడింది. పటిష్ఠ పాలననందించడంలో కేశుభాయి పటేల్ వైఫల్యం, తీవ్ర కరువు తాండవించడం, భుజ్‌లో భయానక భూకంపం సంభవించినప్పుడు ప్రభుత్వం సరైన సహాయక చర్యలు చేపట్టలేకపోవడంతో బీజేపీ ప్రతిష్ఠ తీవ్రంగా దిగజారింది. స్థానిక ఎన్నికల్లో పార్టీ ఘోరంగా దెబ్బతింది. మొత్తం 25 జిల్లా పంచాయతీల్లో 23 పంచాయతీలను బీజేపీ కోల్పోయింది. పట్టణ ప్రాంతాల్లో కూడా బీజేపీ పట్టు కోల్పోసాగింది. 2001 సెప్టెంబర్‌లో ఆడ్వాణీ ప్రాతినిధ్యం వహిస్తున్న లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని సబర్మతితో సహా రెండు స్థానాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో పార్టీ ఘోరంగా ఓడిపోయింది. గుజరాత్‌లో నాయకత్వ మార్పు జరగాల్సిందేనని పార్టీ పరిశీలకులు మదన్ లాల్ ఖురానా, కుశాభావు ఠాక్రే నివేదిక సమర్పించారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే వాజపేయి, ఆడ్వాణీల నిర్ణయం మేరకు 2001 అక్టోబర్ 7న మోదీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. నరేంద్రమోదీ సుదీర్ఘకాలం ముఖ్యమంత్రి పదవిలో కొనసాగడమే కాకుండా ప్రధానమంత్రి అవుతారని, అధికారంలో పాతికేళ్ల ప్రస్థానం పూర్తి చేస్తారని వాజపేయి, ఆడ్వాణీలు ఆ రోజు బహుశా ఊహించి ఉండకపోవచ్చు. ఒక పదవిని సాధించడమే కాక, ఆ పదవిలో స్థిరపడి తిరుగులేని నాయకుడుగా ఎదగగలగడం వెనుక మోదీ విజయ రహస్యం ఏమిటి?మోదీ ముఖ్యమంత్రి అయిన వెంటనే తొలుత చేసిన పని పార్టీలో అంతర్గత కుమ్ములాటలను ఉక్కుపిడికిలితో అణచివేయడం తనకు వ్యతిరేకంగా ఉన్న సంజయ్ జోషిని గుజరాత్ నుంచే కాక పార్టీ నుంచి కూడా బయటకు పంపించడంలో మోదీ కృతకృత్యులు కాగలిగారు. సామ, దాన, భేద దండోపాయాలతో తనకు ఎదురు లేకుండా చేసుకుంటేనే మనుగడ సాధించగలమని ఆయన గ్రహించడమే అందుకు కారణం. చిన్నప్పుడు శాఖలో ఒక వ్యక్తి ఆదేశాలివ్వడం, అందరూ వాటిని క్రమశిక్షణతో పాటించడం మోదీ మనసుపై ప్రగాఢ ప్రభావం చూపింది. సంఘ్ పరివార్ వ్యవహారశైలే ఆయన డీఎన్ఏగా మారింది. నాయకుడన్న వ్యక్తి ఏది చెబితే అదే జరగాలని, రెండో అభిప్రాయానికి ఆస్కారం లేదని ఆయన పూర్తిగా విశ్వసించారు. తన చుట్టూ ఉన్నవారు తననే గమనించేలా, తన మాటే వినేలా చేయడం ఆయన తత్వంలో జీర్ణించుకుపోయిందని ఆయనపై రచనలు చేసిన అనేకమంది రచయితలు అభిప్రాయపడ్డారు. నరేంద్రమోదీ తన ప్రత్యర్థులను ఎప్పుడూ సహించరని, గుజరాత్‌లో ఆయన మంత్రివర్గంలో హోంశాఖ సహాయమంత్రిగా ఉన్న గోవర్ధన్ జడాఫియా వ్యాఖ్యానించారు. జడాఫియా మాత్రమే కాదు, మోదీకి గురువుగా ప్రసిద్ధుడైన కేశుభాయి పటేల్ కూడా తన శిష్యునికి వ్యతిరేకంగా వేర్వేరు పార్టీలు స్థాపించి తెరమరుగయ్యారు.

గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో తాను అనుసరించిన వైఖరినే ప్రధానమంత్రి అయ్యాక కూడా మోదీ అనుసరించారు. గుజరాత్ అల్లర్ల సమయంలో తనకు అండగా నిలిచి తన పదవి పోకుండా కాపాడి, మొత్తం పార్టీ మద్దతునిచ్చేలా చేసిన లాల్‌కృష్ణ ఆడ్వాణీ, తనను ఏకతా యాత్రలో వెంట తీసుకువెళ్లిన మురళీ మనోహర్ జోషిని ఆయన మార్గదర్శక మండలికి పంపించారు. అయితేనేం, మోదీ ప్రధాని అయినప్పటి నుంచీ గత పన్నెండు సంవత్సరాలుగా బీజేపీలో ఎలాంటి లుకలుకలు లేవు. మంత్రులు గానీ, పార్టీ సభ్యులు గానీ నాయకత్వానికి వ్యతిరేకంగా కిక్కురుమన్న సందర్భాలు లేవు. ఎవరిని కేంద్రమంత్రిగా నియమించినా ముఖ్యమంత్రిగా నియమించినా, చివరకు పార్టీ జాతీయ అధ్యక్షుడుగా ఎవరిని నియమించినా అడిగేవారు లేరు. ఒక పరిపాలకుడిగా బ్యూరోక్రాట్లతో చర్చించినట్లు మోదీ కనపడినా రాజకీయ కీకారణ్యంలో ఆయనే రారాజు. మోదీ చెప్పిందే వేదం. పార్టీ నేతలే కాదు, ఎన్డీఏలో ఒకప్పుడు మోదీని వ్యతిరేకించిన నేతలందరూ ఇవాళ ఆయన పుట్టిన రోజు వేడుకలు జరుపుతున్నారు. ఈ సందర్భంగా పోటీపడి మోదీని పొగడడం, దీపాలు వెలిగించడం చేస్తున్నారంటే రాజకీయాలపై ఆయన పట్టు బిగించిన తీరును అభినందించాల్సిందే. బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని సైతం ఉపేక్షించిన నేతలు మోదీ జన్మదినాన్ని జరుపుకుంటున్నారంటే అది ఆయన నాయకత్వ విశిష్టత అని చెప్పక తప్పదు. ఇదివరకు నియంతృత్వ పాలకుల ఆధిపత్యానికి, నిఘాకు సంకేతంగా 'బిగ్ బ్రదర్ ఈజ్ వాచింగ్' అని హెచ్చరించేవారు.

## అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు..

మొదటిపేజీ తరువాయి

అవసరమైన చోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో 24 గంటలూ అందుబాటులో ఉండే కంట్రోల్ రూమ్, టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి ప్రజలకు తక్షణ సహాయం అందించాలని కలెక్టర్లను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించేలా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, వాగులు, చెరువులు, వరద ప్రవాహ ప్రాంతాల వైపు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు.

## సాంకేతికతను అందిపుచ్చుకునే బాధ్యత యువతరానిదే: చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ప్రపంచమంతా మెచ్చే నగరంగా అమరావతి మారుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తుళ్లూరు మండలం అబ్బరాజుపాలెం వద్ద ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఫౌండేషన్ కార్యక్రమంలో సీఎం పాల్గొని భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. రాజధానిలో నిర్మించే ఎల్వీ ప్రసాద్ ఇనిస్టిట్యూట్ ప్రపంచంలోనే నంబర్ వన్ కావాలని ఆకాంక్షించారు. ఈ ఇనిస్టిట్యూట్‌కి 12 ఎకరాలు కేటాయించినట్లు తెలిపారు.

"అమరావతికి అనేక ఉన్నత విద్యాసంస్థలు వచ్చాయి.. వస్తున్నాయి. రూ.60వేల కోట్లతో రోడ్లు నిర్మిస్తున్నాం. రాజధానికి స్పోర్ట్స్ సిటీ, విమానాశ్రయం వస్తాయి. అమరావతి హెల్త్ కేర్ హబ్‌గా మారుతుంది. క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్.. గేమ్ ఛేంజర్స్ అవుతాయి. ప్రపంచంలో ఆరు దేశాల్లోనే క్వాంటమ్ ఉంది.. అమరావతికీ వస్తుంది. 21 కంపెనీలు స్టార్టప్‌లతో ముందుకొచ్చాయి. ఏఐ, డేటా సెంటర్, క్వాంటమ్, డీప్ టెక్నాలజీ వస్తున్నాయి. కర్నూలులో అన్ని రకాల డ్రోన్లు తయారు చేస్తున్నారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. భవిష్యత్తు అంతా ఇన్నోవేషన్స్ రంగానిదే. ప్రతి ఆవిష్కరణకు అమరావతే వేదిక కావాలి. సాంకేతికతను అందిపుచ్చుకునే బాధ్యత యువతరానిదే" అని సీఎం చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో మంత్రి నారాయణ, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్‌నినో వల్ల కాదు..

### కాంగ్‌నినో వల్లే కరెంట్ కోతలు: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ వచ్చాక రాష్ట్రంలో కరెంట్ ఇబ్బందులు ఉన్నాయని అన్ని పత్రికలు కథనాలు రాశాయి. ఏ సబ్‌స్టేషన్‌లో చూసినా 6 గంటలకు మించి విద్యుత్ సరఫరా ఉండట్లేదు. కరెంట్ ఇవ్వట్లేదని అడిగితే ఎల్‌నినో అంటున్నారు. ఎన్‌నినో వల్ల కాదు.. కాంగ్‌నినో వల్లే ఈ కరెంట్ కోతలు.

జెన్‌కోలో బొగ్గు నిల్వలు లేవు. సింగరేణిలో 40లక్షల టన్నుల బొగ్గు మాయమైంది. బొగ్గు ఉంటే ఎందుకు థర్మల్ విద్యుత్ స్టేషన్లను మూసేస్తున్నారు? నీళ్లు లేక జల విద్యుత్ ప్లాంట్లు మూతపడ్డాయి. మీరు హామీ ఇచ్చినట్లుగా రాష్ట్రంలోని రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వాల్సిందే" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

వర్షాల పరిస్థితిపై సమీక్షించారు. వర్షాల ప్రభావం, నీటి ప్రవాహాలు, రిజర్వాయర్లు, కాజ్‌వేలు తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం కారణంగా పశ్చిమ ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా విజయనగరం, నెల్లిమర్ల డెంకాడ, పూసపాటిరేగ, భోగాపురం ఎస్.కోట తదితర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. తాటపూడి ఆంధ్ర, నాగావళి, మడ్డువలస, నారాయణపురం తదితర రిజర్వాయర్లలో నీటి ప్రవాహ పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. బ్యారేజీలు, వాగులు, వంకలు, కాజ్‌వేల వద్ద పరిస్థితి ప్రమాదకరంగా మారకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.

పూసపాటిరేగ, భోగాపురం ప్రాంతాల్లో హై అలర్ట్ కొనసాగించాలని, నీటి ప్రవాహాలు, వర్షపాతం పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పట్టణాలు, గ్రామాల్లో డ్రైనేజీలు సజావుగా పనిచేసేలా చర్యలు తీసుకుని మురుగు కాలువల్లో నీరు నిల్వకుండా, నిరంతరం ప్రవాహం ఉండేలా చూడాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సంయుక్త కలెక్టర్ ఎస్ సేధు మాధవన్, డీఆర్ఓ సీహెచ్ సత్తిబాబు, ఆర్డీవోలు, డీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

## ప్యారడైజ్ సినిమా టికెట్ ధరల పెంపును పునఃసమీక్షించండి: హైకోర్టు

నటుడు నాని నటించిన ప్యారడైజ్ సినిమా టికెట్ ధరల పెంపును పునఃసమీక్షించి ఉపసంహరించుకునే అంశాన్ని పరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది. టికెట్ ధరల పెంపు మెమోను సవాలు చేస్తూ ఓ న్యాయవాది దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్ విచారణ చేపట్టి ఈమేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. "ఈ సినిమా టికెట్ ధరలను పెంచుతూ ప్రభుత్వం ఈనెల 20న జారీ చేసిన మెమో.. చట్టంతోపాటు ఈ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులకు విరుద్ధం. అయితే కోర్టు ధిక్కరణ పిటిషన్‌లో ఎలాంటి ఆదేశాలివ్వలేం. ఈనెల 24న విడుదల కానున్న ప్యారడైజ్ సినిమా టికెట్ ధరల పెంపు మెమోను పునఃసమీక్షించండి. ఉపసంహరించుకునే విషయాన్ని హోంశాఖ ముఖ్యకార్యదర్శి విచక్షణకే వదిలేస్తున్నాం" అని న్యాయమూర్తి పేర్కొన్నారు. ఈ కేసులో ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ కౌంటర్లు దాఖలు చేయాలంటూ విచారణను 4 వారాలకు వాయిదా వేశారు.

ప్రేక్షకులతో సినిమా చూస్తా.. అనుమతివ్వాలని సీఎంకు నాని అభ్యర్థన

తాను నటించిన 'ప్యారడైజ్' సినిమా ప్రీమియర్ షోను ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని థియేటర్‌లో ప్రేక్షకులతో కలిసి చూసేందుకు అనుమతి ఇవ్వాలని కథానాయకుడు నాని... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలను ఎక్స్ వేదికగా అభ్యర్థించారు. 'ప్రభుత్వం సూచించిన అన్ని నిబంధనలు, భద్రతా చర్యలను పాటిస్తాం. నా అభ్యర్థనను పరిశీలించగలరు' అని నాని తన పోస్ట్‌లో కోరారు.

## వైభవోపేతంగా చక్రధారుడి చక్రస్నానం

తిరుమల: తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు బుధవారం వైభవంగా ముగిశాయి. తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాలకు ముగింపుగా చివరి రోజున ఉదయం శ్రీవారి పుష్కరిణిలో చక్రస్నానం (అవభృథం) అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు.



శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం అంతకుముందు తెల్లవారుజామున 3 నుంచి 6 గంటల వరకు స్వామివారికి పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. అనంతరం ఉదయం 6 నుంచి 9 గంటల మధ్య శ్రీ భూవరాహస్వామివారి ఆలయ ముఖమండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపన తిరుమంజనం వైఖానస ఆగమోక్తంగా నిర్వహించారు.

## ప్రతి గడపకూ ఆరోగ్య సంరక్షణ..

### ఆయుష్మాన్ భారత్‌పై మోదీ

మొదటిపేజీ తరువాయి

**48.54 కోట్ల ఆయుష్మాన్ కార్డుల జారీ..**

ఆయుష్మాన్ భారత్ పథకం గురించి కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా (జీ ౖ౨ ఛ్ఞు౨ఞ్జు) మాట్లాడుతూ.. ఇప్పటివరకు 48.54 కోట్ల మంది ప్రజలకు ఆయుష్మాన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న 39 వేలకు పైగా నమోదిత ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో రూ.2 లక్షల కోట్లకు పైగా విలువైన వైద్య సేవలు అందించామన్నారు. పెరుగుతున్న వైద్య ఖర్చుల భారం సామాన్య ప్రజలపై పడకుండా ఉండేందుకు.. సకాలంలో చికిత్స పొందేందుకు వీలుగా ప్రధాని మోదీ దార్శనికతతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాని మోదీ 2018లో ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ఝార్ఖండ్‌లో ప్రారంభించారు.

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను అరెస్ట్ చేయండి:

మొదటిపేజీ తరువాయి

సర్‌పై ఈసీలోనే అసమ్మతి అంటూ కథనాలు.. స్పష్టతనిచ్చిన ఎన్నికల సంఘం

'ఓటు చోరీ.. రాజ్యాంగంపై జరుగుతోన్న ప్రత్యక్ష దాడి. దేశవ్యాప్తంగా జరుగుతోన్న ఈ కార్యక్రమానికి జ్ఞానేశ్ కుమార్ ప్రధాన సూత్రధారి. మోదీ సహా పలువురు ప్రముఖ నేతలు తెర వెనక ఉండి చక్రం తిప్పుతున్నారని ప్రజలకు అర్థమయ్యింది. భాజపా, ఆర్ఎస్ఎస్, ఈసీ దేశద్రోహానికి పాల్పడ్డాయి. వారు తగిన శిక్ష అనుభవించే రోజు దగ్గరలోనే ఉంది' – రాహుల్ గాంధీ

'జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల ప్రక్రియను బలహీనపరిచారని మీడియా నివేదికలు సూచిస్తున్నాయి. దాని ద్వారానే మోదీ ఎన్నికల్లో గెలుస్తూ వస్తున్నారు. ఈ దారుణాలకు పాల్పడినందుకు జ్ఞానేశ్ కుమార్‌ను అరెస్టు చేసి, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం. ఆయన నేతృత్వంలో జరిగిన దిల్లీ, మహారాష్ట్ర, బిహార్, పశ్చిమ బెంగాల్, హరియాణా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ఎన్నికలను రద్దు చేసి.. మళ్లీ నిర్వహించాలి' –కేజ్రీవాల్

'ఓటు అనేది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు. ఇది మన ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. అటువంటి హక్కులను ప్రజలకు దూరం చేసిన జ్ఞానేశ్ కుమార్‌కు సీఈసీగా కొనసాగే హక్కు లేదు' –కేసీ వేణుగోపాల్

'అక్రమంగా ఓట్లు తొలగించినందుకు జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి. ఈ చర్యల వెనుక ఎవరున్నారో విచారించడానికి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి' –కపిల్ సిబల్

'భారత ఎన్నికల సంఘాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడానికి జ్ఞానేశ్ కుమార్‌ను ఎన్నికల సంఘంలోకి భాజపా పంపింది. ఆయన ఎన్ని అక్రమాలు చేస్తున్నా అవి బయటపడకుండా రక్షిస్తోంది. కోట్లాది మంది భారతీయుల ఓటు హక్కును హరించిన సీఈసీకి తగిన శిక్ష విధించాలి' –పవన్ ఖేడా

## ఈసీల నియామకాలపై సుప్రీం ధర్మాసనంలో భిన్నాభిప్రాయాలు

ఎన్నికల సంఘం సీఈసీ , ఈసీల ఎంపిక ప్రక్రియపై దాఖలైన పిటిషన్‌ను విస్తృత ధర్మాసనానికి నివేదించడంపై సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమ్యాయి. ఈ ప్రక్రియ నుంచి సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌ను తప్పించి ఆ స్థానాన్ని ప్రధాని నామినేట్ చేసిన కేంద్ర మంత్రితో భర్తీ చేయాలంటూ 2023లో వెలువడిన చట్టాన్ని సవాలు చేస్తూ పిటిషన్ దాఖలైంది. దీనిని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ విచారించారు.

జస్టిస్ దత్త దీనిపై తీర్పునిస్తూ.. ఎన్నికల సంఘం స్వతంత్రత, తటస్థతలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. స్వేచ్ఛాయుత ఎన్నికలు నిర్వహించేలా 2023లోని చట్టం రాజ్యాంగ ప్రమాణాలను అందుకుంటుందా..? అని సందేహించారు. ఈ ప్రక్రియ కేవలం అలంకారప్రాయంగా మిగిలిపోతుందన్నారు. ఉన్నత స్థాయి ధర్మాసనానికి నివేదించాలన్న ప్రభుత్వ అభ్యర్థనను తిరస్కరించారు. "ఐదు రోజుల పాటు ఈ పిటషన్‌పై వాదనలు విన్నాం. ఏకతాటిపై మాట్లాడి ఉంటే సంస్థాగత సమైక్యత కనిపించేది.. దురదృష్టవశాత్తు భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. పాలకులు చట్టానికి లోబడి ఉండాలే కానీ.. చట్టానికి అతీతులు కాదన్నది రాజ్యంగ సూత్రం" అని పేర్కొన్నారు.

ఇక జస్టిస్ దత్తా అభిప్రాయాలతో జస్టిస్ శర్మ విభేదించారు. "ఈ విషయంలో ఓ కీలక న్యాయపరమైన ప్రశ్న ఉంది. దీనిని విస్తృత ధర్మాసనం పరిశీలించాలి" అని పేర్కొన్నారు. ఈ భిన్నాభిప్రాయాల నేపథ్యంలో విషయాన్ని సీజేఐ ఎదుట ఉంచాలని నిర్ణయించారు.

## జూరాల ప్రాజెక్టుకు నీటి విడుదలకు కర్ణాటక అంగీకారం

మొదటిపేజీ తరువాయి

బెంగళూరు: తెలంగాణలోని జూరాల ప్రాజెక్టుకు నీటి విడుదలకు కర్ణాటక ప్రభుత్వం అంగీకరించింది. విడతల వారీగా 3 టీఎంసీల నీటిని విడుదల చేసేందుకు కర్ణాటక సీఎం డీకే శివకుమార్ అంగీకారం తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు ఆ రాష్ట్ర సీఎం, అధికారులతో మరోసారి భేటీ అయ్యారు. జూరాల ప్రాజెక్టు కింద నీటి అవసరాలు, రైతుల సమస్యలను నేతలు డీకే శివకుమార్, ఆ రాష్ట్ర ఇరిగేషన్ అధికారులకు వివరించారు. దీంతో నీటి విడుదలకు కర్ణాటక సీఎం అంగీకారం తెలిపారు.

## తీరం దాటనున్న తీవ్ర వాయుగుండం..

### తీర ప్రాంతాల్లో ఫ్లాష్ ఫ్లడ్స్

మొదటిపేజీ తరువాయి

విశాఖ: కళింగపట్నానికి సమీపంలో ఇవాళ రాత్రి 8 - 12 గంటల మధ్య తీవ్ర వాయుగుండం (ఖమ్ఫ్ట్రవతీ ఖజూ ఛ్ఫ్వ)తీరం దాటే అవకాశముందని విశాఖలోని తుపాను హెచ్చరికల కేంద్రం తెలిపింది. తీరం దాటే సమయంలో 50-70 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, తీర ప్రాంతాల్లో ఫ్లాష్ ఫ్లడ్స్‌కు ఆస్కారముందని పేర్కొంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

కాకినాడ, గంగవరం, విశాఖపట్నం, కళింగపట్నం పోర్టుల్లో అధికారులు మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఇవాళ.. శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాలకు రెడ్ అలర్ట్ చేశారు. విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, నంద్యాల, కర్నూలు, అనంతపురం జిల్లాకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. గురువారం.. అల్లూరి, ఏలూరు జిల్లాలకు రెడ్ అలెర్ట్, శ్రీకాకుళం విజయనగరం విశాఖ, పార్వతీపురం మన్యం, విశాఖ, అనకాపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు జిల్లాలకు ఎల్లో అలర్ట్, 25న అల్లూరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.

# వేయి స్తంభాల దేవాలయంలో 40 ఏళ్ల సంప్రదాయం..
# వైభవంగా ఉత్తిష్ఠ గణపతి శ్రీచక్ర స్నానం

- కాకతీయుల కట్టడాలు ప్రపంచానికే ఆదర్శం: తనికెళ్ల భరణి
- వేయి స్తంభాల గుడి అభివృద్ధికి చర్యలు: గుండు సుధారాణి
- భక్తుల కోలాహలం మధ్య గణపతి నిమజ్జన వేడుకలు
- ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ : వేదమంత్రాల మధ్య గంగమ్మ ఒడిలో గణపయ్య





హనుమకొండ సెప్టెంబర్ 23 (జనసముద్రం)

చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. పది రోజులపాటు విశేష పూజలు అందుకున్న ఉత్తిష్ఠ గణపతికి గణపతి అథర్వణ శీర్ష మూలమంత్ర యుక్తంగా పూజలు నిర్వహించి, కలశ ఉద్వాసన అనంతరం ఐరావత వాహనంపై పల్లకి సేవ నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, మహిళల మంగళహారతులు, వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారిని ప్రాచీన కోనేరు వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. గత 40 సంవత్సరాలుగా కొనసాగుతున్న సంప్రదాయం ప్రకారం ఆగమశాస్త్రానుసారం ప్రాచీన కోనేరులో గంగమ్మ ఒడిలో ఉత్తిష్ఠ గణపతికి శ్రీచక్ర స్నానాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి భక్తులపై గంగాజలాన్ని చల్లారు. పల్లకి సేవలో తనికెళ్ల భరణి

ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, సినీ రచయిత, గాయకుడు తనికెళ్ల భరణి ములుగు--ఏటూరునాగారం ప్రాంతాల్లో షూటింగ్ నిమిత్తం వచ్చిన సందర్భంగా వేయి స్తంభాల దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకతీయుల నిర్మాణాలు, వారు ప్రజలకు అందించిన సేవలు ప్రపంచానికి ఆదర్శమని అన్నారు. కరువు కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడంతో పాటు రైతుల సాగు, తాగునీటి అవసరాల కోసం కాకతీయులు చెరువులు, నీటి వనరులను అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. శ్రీచక్ర స్నానంలో కుడా చైర్మన్ దంపతులు

నూతనంగా నియమితులైన కుడా చైర్మన్ గుండు సుధారాణి, ఆమె భర్త గుండు ప్రభాకర్ దేవాలయాన్ని సందర్శించగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రాచీన కోనేరులో జరిగిన శ్రీచక్ర స్నానంలో దంపతులు పాల్గొన్నారు. వందలాది మంది భక్తులు మహాగణపతి ధ్వజాలు, జెండాలను స్వీకరించి "గణపతి బప్పా మోరియా" అంటూ నినాదాలు చేశారు. భక్తులు తీసుకొచ్చిన మట్టి గణపతి విగ్రహాలను ప్రాచీన కోనేరులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ గుండు సుధారాణి మాట్లాడుతూ తాను నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్‌తో కలిసి వేయి స్తంభాల దేవాలయ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి అందుబాటులో ఉన్న నిధులను వినియోగించి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఆలయ ముందుభాగంలోని ఇళ్ల విషయంలో గతంలో న్యాయస్థానాలను ఆశ్రయించిన గృహ యజమానులతో చర్చించి, వారికి నష్టపరిహారం చెల్లించి ఇళ్లను తొలగించి అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వరంగల్‌కు విమానాశ్రయం రావడం, నగర అభివృద్ధి నేపథ్యంలో ట్రైసిటీని సమగ్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాకతీయుల చారిత్రక కట్టడాలను పర్యాటక పరంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తాను తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యురాలిగా ఉన్న సమయంలో ఉత్సవాల అనంతరం శ్రీచక్ర స్నానం నిర్వహించేవారని, అదే సంప్రదాయాన్ని వేయి స్తంభాల దేవాలయంలో చూడటం ఆనందంగా ఉందని సుధారాణి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో డి. అనిల్ కుమార్, ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, మణికంఠ శర్మ, ప్రణవ్, శ్రవణ్, కాసిలింగాచారి, వేముగంటి దత్తు శర్మ, సేవా సమితి సభ్యులు కట్ల రాజు, గరిగె అశోక్, కంజుల మహేష్, వంశీ, ప్రభాకర్ గౌడ్, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్‌కు పిల్లలను దూరంగా ఉంచాలి

- అధిక స్క్రీన్ టైమ్‌తో పిల్లల అభివృద్ధిపై ప్రభావం



జన సముద్రం న్యూస్ । నల్లగొండ । నాంపల్లి । సెప్టెంబర్ 23

నాంపల్లి: పిల్లలు ఏడుస్తున్నారని మారాం చేస్తున్నారని వెంటనే మొబైల్ ఫోన్ చేతికి ఇచ్చే అలవాటును తల్లిదండ్రులు మానుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చిన్నారులు ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లు టీవీల ముందు గడపడం వల్ల వారి మాటతీరు ప్రవర్తన ఇతరులతో కలిసిమెలిసి ఉండే విధానంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

అధిక స్క్రీన్ టైమ్ కారణంగా కొంతమంది పిల్లల్లో మాటలు ఆలస్యంగా రావడం పిలిచినా స్పందించకపోవడం ఇతరులతో కలవడానికి ఆసక్తి చూపకపోవడం విచిత్రమైన ప్రవర్తన కనిపించడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని చెబుతున్నారు. వీటిని కొన్నిసార్లు వర్చువల్ ఆటిజంగా పేర్కొంటున్నప్పటికీ ఇటువంటి లక్షణాలు కనిపించినంత మాత్రాన ఆటిజంగా నిర్ధారించలేమని నిపుణులు సూచిస్తున్నారు.

పిల్లలను మొబైల్ టీవీలకు దూరంగా ఉంచడంతో పాటు తల్లిదండ్రులు వారితో ఎక్కువ సమయం గడపాలని వైద్యులు సూచిస్తున్నారు. పిల్లలతో మాట్లాడటం ఆటలు ఆడించడం కథలు చెప్పడం పుస్తకాలు చదివించడం కుటుంబ సభ్యులతో కలిసి సమయం గడిపేలా చేయడం ద్వారా వారి మానసిక భాషా సామాజిక వికాసానికి తోడ్పడవచ్చని పేర్కొంటున్నారు. పిల్లల్లో మాటల అభివృద్ధి ఆలస్యం స్పందనలో మార్పులు లేదా ఇతర అసాధారణ లక్షణాలు నిరంతరం కనిపిస్తే ఆలస్యం చేయకుండా బాల వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

## మెడికల్ సిట్ విద్యార్థిని సన్మానించిన ఉపాధ్యాయులు




జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.

మొదటి ప్రయత్నంలోనే మెడికల్ సీటు సాధించి లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్ విద్యార్థికి సన్మానం

లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్ లో నర్సరీ నుండి 10వ తరగతి, జూజ- 2024 .విద్యార్థి ఈ.ప్రజ్ఞాన్ రెడ్డి. నీట్. 2026 లో ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ లో 293 ఖఅని సాధించి ప్రభుత్వ కళాశాల రాజన్న సిరిసిల్ల జిల్లాలో సీటు సాధించాడు. మొదటి ప్రయత్నంలోనే వీదీదూ సీటు సాధించిన ప్రజ్ఞాన్ రెడ్డిని పాఠశాల యాజమాన్యం శాలువాతో సత్కరించి, తల్లిదండ్రులు శ్వేత-రామకృష్ణారెడ్డిలను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ చుక్క అల్లాజీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో కూడా మంచి నాణ్యమైన విద్యనందించే పాఠశాలల్లో లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్ కూడా ముందుంటుందని అన్నారు. గత 25 సం॥రాలుగా ఎంతోమంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దిన ఘనత తమ లిటిల్ స్కాలర్స్ విద్యాసంస్థలదని తెలిపారు.

ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సావిత్రి, ప్రిన్సిపల్ చెన్నయ్య గౌడ్, ఉపాధ్యాయులు శివలింగం హైమవతి, శ్రీజన్య, స్వాతి, స్వప్న తదితరులు అభినందించారు.

## వరంగల్ ఎయిర్‌పోర్టుకు శ్రీ జగద్గురు రేణుకాచార్యుల పేరు ప్రతిపాదన

- మామునూరు విమానాశ్రయానికి నామకరణం చేయాలని శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి విజ్ఞప్తి






ఎల్కతుర్తి సెప్టెంబర్ 23 (జనసముద్రం)

వరంగల్ మామునూరు విమానాశ్రయం రూపుదిద్దుకుంటుండటం సంతోషకరమైన విషయమని హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ వీరశైవ జంగమ ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్వర్ణ నంది పురస్కార గ్రహీత, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం పొందిన శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి అన్నారు. మామునూరు విమానాశ్రయం అభివృద్ధి ద్వారా వరంగల్ ప్రజల భవిష్యత్తుకు ఉజ్వల బాటలు వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ మామునూరు విమానాశ్రయం అందుబాటులోకి వస్తే వరంగల్ ప్రాంతానికి విమాన రాకపోకలు పెరిగి ఆర్థిక, పారిశ్రామిక, పర్యాటక, విద్యా రంగాల అభివృద్ధికి మరింత అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. వరంగల్‌కు చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన పేరును విమానాశ్రయానికి పెట్టడం ద్వారా ఈ ప్రాంత వారసత్వాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పే అవకాశం ఉంటుందని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాకలో వెలసిన శ్రీ జగద్గురు రేణుకాచార్యుల పీఠానికి విశిష్టమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉందని ఆయన తెలిపారు. శ్రీ జగద్గురు రేణుకాచార్యుల స్వయంభు పంచాచార్య పీఠం వీరశైవ సంప్రదాయంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని పేర్కొన్నారు. జగద్గురు రేణుకాచార్యులు దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక సేవలను అందించిన మహనీయులుగా వీరశైవ సంప్రదాయంలో గౌరవింపబడుతున్నారని తెలిపారు. అలాంటి మహనీయుని పేరును అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయానికి పెట్టడం ద్వారా తెలంగాణ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేయవచ్చని అన్నారు. అందువల్ల వరంగల్ మామునూరు విమానాశ్రయానికి లి'శ్రీ జగద్గురు రేణుకాచార్య ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్'లిగా పేరు పెట్టాలని తెలంగాణ ప్రభుత్వానికి శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలించి, కొలనుపాక శ్రీ జగద్గురు రేణుకాచార్యుల పీఠం ప్రాశస్త్యాన్ని గుర్తిస్తూ తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. మామునూరు విమానాశ్రయం అభివృద్ధి పనులు వేగంగా పూర్తిచేసి వరంగల్ ప్రజలకు త్వరితగతిన విమాన ప్రయాణ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. విమానాశ్రయానికి శ్రీ జగద్గురు రేణుకాచార్యుల పేరు పెట్టడం ద్వారా వరంగల్ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. మహేష్, వంశీ, ప్రభాకర్ గౌడ్, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక మండపాలసందర్శన

- కో ఆప్షన్ సభ్యులు చుక్క అల్లాజీ గౌడ్.



జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.

ఆమనగల్ మున్సిపల్ మరియు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మున్సిపాల్ కో ఆప్షన్ సభ్యులు చుక్క అల్లాజి గౌడ్. సందర్శించారు.

ఈ సందర్భంగా అమనగల్ మున్సిపాలిటీలోని వినాయక మండపాలను దర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.

ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వినాయకుడిని ప్రార్థించినట్లు అల్లాజీ గౌడ్. తెలిపారు. పండుగల సందర్భంగా గ్రామాల్లో ఐక్యతను చాటుతూ భక్తి, సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమాంలో కో ఆప్షన్ సభ్యులు చుక్క అల్లాజిగౌడ్ సావిత్రి. అడారపు వెంకటేష్ స్పందన. తాళ్ల శేఖర్. తాళ్ల రమణ. గడిగే రవి.సాయి చారి.మహేష్. నరేష్. తదితరులు పాల్గోన్నారు

## 11వ ఆయుర్వేద దినోత్సవ వేడుకలు



జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.

11వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా బుధవారం ఆమనగల్ ప్రభుత్వ హోమియో డిస్పెన్సరీలో డా. శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆయుర్వేద దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కౌన్సిలర్ మహేష్. వారితోపాటు మంగళపల్లి ఉపసర్పంచ్ శ్రీను, సిహెచ్ సి వైద్యులు డా. ఊర్మిళ, డా. స్వాతి, ఫార్మసిస్టులు సత్యమ్మ, ఇందిర, హెచ్ఈవో. తిరుపతి రెడ్డి, ఉమాపతి, లక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ వేణు, తోట నందు, కాంతి సాయి, శ్రీను, నరేష్, గోపాల్ రెడ్డి, సాయి తదితరులు పాల్గోన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

- చలో యాదగిరిగుట్టకు తరలిరావాలి : పుట్ట ప్రతాప్





ఎల్కతుర్తి, సెప్టెంబర్ 23 (జనసముద్రం)

ఈ నెల 27న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో 'చలో యాదగిరిగుట్ట' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిదశ, మలిదశ తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొన్న రాష్ట్రంలోని ప్రతి ఉద్యమకారుడు యాదగిరిగుట్టలో జరిగే 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఉద్యమకారులు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరలోనే నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉద్యమకారులు తమ హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఉందని, వారి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు పుట్ట ప్రతాప్, జూపాక శ్రీనివాస్, మర్రి అమరేందర్, మేకల రాజయ్య, వంగ రమేష్, మేకల రాజకుమారి, కమలాబాయి, రాధమ్మ, వజ్రమ్మ, విజ్జమ్మ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్ష సూచనలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎంపీడీవో సంకీర్త్.




జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 23.

రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పినపాక మండల వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో సంకీర్త్ ప్రజలందరికీ భద్రతా సూచనలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం నందు మాట్లాడుతూ ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, కల్వర్టులు, లోతట్టు వంతెనల వద్దకు ఎవరూ వెళ్లకూడదని, ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలతో నీటి ప్రవాహాలను దాటే ప్రయత్నం ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని తెలిపారు. వర్షాలకు తడిసి బలహీనపడిన మట్టి గోడలు, పాత ఇళ్లలో నివాసం ఉండేవారు వెంటనే అప్రమత్తమై ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సూచించిన సురక్షిత ప్రాంతాలకు, ప్రభుత్వ భవనాలలో ఆశ్రయం పొందవచ్చని సూచించారు. తెగిపడిన విద్యుత్ తీగలను, నీటిలో మునిగిన ట్రాన్స్‌ఫార్మర్లను, వర్షపు నీటిలో నిలిచిన విద్యుత్ స్తంభాలను తాకవద్దని, పశువులను విద్యుత్ స్తంభాల వద్ద కట్ట రాదని, విద్యుత్ ప్రమాదం జరిగితే, ఆ శాఖ అధికారులకు లేదా పంచాయతీ సిబ్బందికి సమాచారం ఇవ్వవచ్చని సూచించారు. వరద నీరు తాగునీటి వనరులలో చేరే ప్రమాదం ఉన్నందున, వ్యాధులు ప్రబలకుండా ఉండటానికి ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగడ సురక్షితమని ,పిల్లలను చెరువులు, వాగులు, గుంతల వద్దకు పోనీయకుండా, పశువులను ఎత్తైన, సురక్షిత ప్రదేశాలలో ఉంచటం మేలని తెలిపారు. ప్రజలు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అధికారుల సూచనలు పాటించాలని, పిల్లలు, వృద్ధుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు కోరారు. మీ గ్రామంలో ఏదైనా ఆపద లేదా అత్యవసర పరిస్థితి తలెత్తితే వెంటనే పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ లేదా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటుచేసిన 6303381852 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

## వినాయక మండపాల్లో మైనంపల్లి పర్యటన.. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు



మల్కాజిగిరి23 సెప్టెంబర్ (జనసముద్రం న్యూస్):

వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్ బాగ్, గౌతమ్ నగర్ డివిజన్లలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్థానిక నాయకులతో కలిసి వివిధ వినాయక మండపాలను సందర్శించారు. మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సంపత్ ఆధ్వర్యంలో మహావీర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మైనంపల్లి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం రాజీవ్ గాంధీ నగర్, గౌతమ్ నగర్ తదితర ప్రాంతాల్లో స్థానికులు ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో మాట్లాడి ఉత్సవ ఏర్పాట్లను తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, బి-బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, పిట్టల శ్రీనివాస్, ఎస్.ఆర్. ప్రసాద్, జీడీ సత్యనారాయణ గౌడ్, డివిజన్ అధ్యక్షులు సత్యమూర్తి, వైనాల ప్రవీణ్, వినోద్ యాదవ్, రాందాస్, సంతోష్ ముదిరాజ్, రామచందర్, సత్యనారాయణ, పార్థసారథి, వెంకన్న, సిరిగిరి రాజు, వినయ్ గౌడ్, ఏ. కొండచారి, రాజు, రవీందర్, శారద, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# స్వేరో ఐడియాలజీని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలి

**●అక్షరం--ఆర్థికం--ఆరోగ్యం--ఆత్మగౌరవం--సాధికారతే స్వేరోస్ లక్ష్య**

**●జ్ఞాన సమాజ నిర్మాణంలో స్వేరోలదే కీలక భూమిక: గద్వాల జిల్లా ఇన్‌చార్జి దుబ్బ నాగేష్**



గద్వాల: స్వేరో ఐడియాలజీని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు స్వేరో నెట్‌వర్క్‌ను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని స్వేరో గద్వాల జిల్లా ఇన్‌చార్జి దుబ్బ నాగేష్ అన్నారు.
అక్షరం, ఆర్థికం, ఆరోగ్యం, ఆత్మగౌరవం, సాధికారత లక్ష్యంగా స్వేరోస్ ముందుకు సాగుతున్నారని తెలిపారు. అణచివేయబడిన, అణగారిన వర్గాలకు జ్ఞానం, ఆత్మగౌరవం, సాధికారతతో పాటు సామాజికంగా ఎదగడానికి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ తోడుగా నిలవాలని పిలుపునిచ్చారు.

### నిర్మాణమే శరణ్యం

డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్ఫూర్తితో పనిచేస్తూ, సమాజంలోని భావసారూప్యత గల వ్యక్తులను వ్యవస్థలను ఒకే వేదికపైకి తీసుకురావాలని దుబ్బ నాగేష్ పేర్కొన్నారు. స్వేరో భావజాలాన్ని కేవలం మాటలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి స్వేరోపై ఉందన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కలలు కంటున్న జ్ఞాన సమాజ నిర్మాణానికి గద్వాల జిల్లాలో స్వేరో జిల్లా కమిటీ ఏర్పాటు ఎంతో కీలకమని తెలిపారు. గ్రామాలు, మండలాలు, జిల్లా స్థాయిలో చురుకైన కార్యకర్తలను సమన్వయం చేసి బలమైన నెట్‌వర్క్‌ను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు.
జ్ఞానం ద్వారా చైతన్యం, చైతన్యం ద్వారా ఆత్మగౌరవం, ఆత్మగౌరవం ద్వారా సాధికారత సాధించే దిశగా స్వేరోలు ముందుకు సాగాలని దుబ్బ నాగేష్ పిలుపునిచ్చారు. రాబోయే తరాలకు జ్ఞాన సమాజాన్ని అందించడంలో స్వేరోలు ప్రధాన భూమిక పోషించేలా జిల్లా కమిటీని పటిష్టంగా నిర్మించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

### ఈనెల 26న గద్వాల జిల్లా తన స్వేరో కమిటీ ఎన్నిక

ఈనెల 26న గద్వాల జిల్లా కేంద్రంలో సేవ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఇన్చార్జ్ దుబ్బ నాగేష్ పేర్కొన్నారు. సమావేశ అనంతరం గద్వాల జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశానికి జిల్లాలోని ముఖ్య నాయకులు గ్రామ మండల స్థాయి స్వేరో నాయకులు పాల్గొనవలసిందిగా కోరారు
-- దుబ్బ నాగేష్
స్వేరో గద్వాల జిల్లా ఇన్‌చార్జి

# వల్లభాపూర్ శ్రీ పశుపతినాథ్ దేవస్థానం విఙ్ఞేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవాల ముగింపు

**●భక్తిశ్రద్ధల మధ్య విఙ్ఞేశ్వర స్వామి ఊరేగింపు: శివ శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి**

**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 23 (జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్ గ్రామంలోని శ్రీ పశుపతినాథ్ దేవస్థానం శివాలయంలో నిర్వహించిన విఙ్ఞేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిశాయి.నవరాత్రుల సందర్భంగా స్వామివారికి ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించగా, ముగింపు సందర్భంగా బుధవారం సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామ పురవీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగించారు.బుధవారం సాయంత్రం 5 గంటలకు ఆలయ కమిటీ ఆలయ అర్చకులు శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో స్వామివారికి ఉద్వాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మంగళవాయిద్యాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య స్వామివారి ఊరేగింపు ప్రారంభమైంది.ఆలయం నుంచి ప్రారంభమైన యాత్ర గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగింది.స్వామివారి ఊరేగింపు సందర్భంగా గ్రామంలోని మహిళలు, భక్తులు భక్తిశ్రద్ధలతో మంగళహారతులతో స్వాగతం పలికారు.పలువురు భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.స్వామివారిని గంగమ్మ ఒడికి సాగనంపుతూ తమ కుటుంబాలకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, తాము కోరుకున్న కోర్కెలన్నీ నెరవేరాలని ప్రత్యేకంగా ప్రార్థించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ, నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారని తెలిపారు.స్వామివారి అనుగ్రహంతో గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ కరుణ ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు.గ్రామ చెరువులో నీరు సమృద్ధిగా ఉండటం, చెరువు నిండుకుండలా కళకళలాడుతుండటంతో భక్తుల్లో ఆనందం వ్యక్తమైంది. స్వామివారి ఉత్సవ ఊరేగింపుకు చెరువు జలకళతో స్వాగతం పలుకుతున్నట్లుగా ఉందని పలువురు భక్తులు పేర్కొన్నారు.సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండడంతో పంటలు పుష్కలంగా పండాలని స్వామివారిని వేడుకున్నారు.విఙ్ఞేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవాల ముగింపు ఊరేగింపులో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.కార్యక్రమం భక్తి వాతావరణంలో ప్రశాంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావన ఋషి, సభ్యులు రామారావు, రవీందర్‌రావు, లక్ష్మణరావు,శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, ప్రశాంతరావు, విజయకుమార్, మహేందర్,సోనూ తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ థామస్ పాఠశాలలో వినాయక నిమజ్జనం ఘనంగా

**●ఆటపాటలు, కోలాటాలతో విద్యార్థుల సందడి**

**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 23 (జనసముద్రం)**



హనుమకొండ జిల్లా
ఎల్కతుర్తి మండలంలోని సెయింట్ థామస్ పాఠశాలలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ప్రత్యేకంగా మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టారు.నిమజ్జన కార్యక్రమంలో విద్యార్థులు ఆటపాటలు, కోలాటాలు, నృత్యాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.భక్తి గీతాలు, గణనాథుడి నామస్మరణలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. విద్యార్థుల ఉత్సాహంతో పరిసరాలు కళకళలాడాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ..విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, భక్తి, సంస్కృతి, సంప్రదాయాలు, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించడమే పాఠశాల లక్ష్యమన్నారు. పర్యావరణ పరిరక్షణపై చిన్ననాటి నుంచే అవగాహన కల్పించేందుకు మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు తెలిపారు.పర్యావరణహితంగా పండుగలను నిర్వహించడం ద్వారా ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.ప్రిన్సిపల్ మర్రి అశోక్, వైస్ ప్రిన్సిపల్ లింగం మొగిలి మాట్లాడుతూ.. విద్యార్థులు నిమజ్జన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు ఐకమత్యం, క్రమశిక్షణ, సంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందుతాయని తెలిపారు.వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి ఆధ్వర్యంలో విద్యార్థులు కోలాటాలు, ఆటపాటలు, భక్తి గీతాలతో నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఉపాధ్యాయులు సరిత, లావణ్య, మమత, కవిత, గీత, స్వప్న, కృష్ణ, ఆశ బేగం, కళ్యాణి, లలిత, సుమలత, రమ్య, రమేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని క్రమబద్ధంగా నిర్వహించారు.భక్తిశ్రద్ధలతో గణనాథుడిని కొలిచి, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించిన నిమజ్జన కార్యక్రమం పాఠశాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: పగడాల సతీష్ రెడ్డి.

**జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 23.**



సింగరేణి సంస్థ జెన్కోకు బొగ్గు సరఫరా నిలిపివేయడం మూలాన ప్రజల జీవితాలు అంధకారంలోకి వెళ్లే ప్రమాదం ఉందని బి ఆర్ ఎస్ పార్టీ పినపాక మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి అన్నారు.సింగరేణి చర్యలను ఖండిస్తూ బయ్యారం క్రాస్ రోడ్ నందు బి ఆర్ ఎస్ పార్టీ మండల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జెన్కోకు బొగ్గు సరఫరాను సింగరేణి సంస్థ నిలిపివేయడానికి ఖండిస్తూ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రధాన ద్వారం వద్ద ఉదయం 9 గంటల నుండి చేపట్టబోతున్న మహా ధర్నా కార్యక్రమానికి మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విచ్చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ మహా ధర్నా కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మండలాల అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, జడ్పిటిసిలు, పిఎసిఎస్ అధ్యక్షులు, మాజీ రైతు బంధు కన్వీనర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, టీబీజీకేఎస్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, వార్డు మెంబర్లు, మహిళ నాయకులు, ఉద్యమకారులు, కార్మిక సంఘాల నాయకులు, ఎస్సీ, ఎస్ టి, బిసి, మైనార్టీ అనుబంధ సంఘాల నాయకులు, సోషల్ మీడియా వారియర్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో బి టి పి ఎస్ గేటు వద్దకు చేరుకుని మహా ధర్నాలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కల్వకుర్తిలో గణనాథులకు గోలి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 23**



కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గారు, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఏడ్మ సత్యం గారితో కలిసిలి ప్రత్యేకంగా దర్శించుకుని, గణనాథునికి పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా వినాయక మండపాల నిర్వాహకులు, భక్తులతో కలిసి గణపతి ఆశీస్సులు పొందారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, కల్వకుర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని గణనాథుడిని ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగులు నాయక్, కల్వకుర్తి కౌన్సిలర్ రామ్ నాయక్, మాజీ కౌన్సిలర్ తాహిర్ అలీ, మాజీ సర్పంచ్ అంజి నాయక్, వార్డు సభ్యులు ముత్యాల నరేష్, కృష్ణ, నాయకులు బాలు, మహేష్, శ్రీను, సాయి, మొగులలీ, గణేష్, అనిల్, సాయి కుమార్, మధు, కార్తీక్, రాజు, అంజి, నితిన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు



**(జనసముద్రం న్యూస్). జగిత్యాల జిల్లా:**
జగిత్యాల పట్టణంలో వినాయక నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ కమిటీ సభ్యులు రాజుకుమార్, విజయలక్ష్మి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి సురేష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.
అలాగే బాలల హెల్ప్‌లైన్ సమన్వయకర్త శ్రవణ్, సిబ్బంది, బాలసదనం పర్యవేక్షకురాలు కావ్య, సిబ్బంది, సఖి కేంద్రం సిబ్బంది నిమజ్జన వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా వినాయకునికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలల సంక్షేమం, పరిరక్షణ కోసం పనిచేస్తున్న వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## వినాయక మండపంలో కొండ లక్ష్మణ్ ప్రత్యేక పూజలు





**(జన సముద్రం న్యూస్) జగిత్యాల జిల్లా:**
వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లాలోని పలు వినాయక మండపాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేఎల్ గ్రూప్ సంస్థల అధినేత కొండ లక్ష్మణ్ మోతే బైపాస్ రోడ్డులోని వినాయక మండపాన్ని సందర్శించారు.
ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం వినాయక విగ్రహంతో నిర్వహించిన ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కొండ లక్ష్మణ్ మాట్లాడుతూ.. వినాయక నిమజ్జన వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని యువతకు సూచించారు. ముఖ్యంగా మద్యం మత్తులో వాహనాలు నడపకుండా, డీజేలు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పోలీసులకు సహకరిస్తూ నిమజ్జన వేడుకలను సురక్షితంగా నిర్వహించుకోవాలని కోరారు.

# కోతలు లేని విద్యుత్ ఇయ్యాలని రేపు సిపిఐ ధర్నా

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 23: డిండి :-**
రాష్ట్ర ప్రభుత్వం కోతలు లేని 16 గంటల నాణ్యమైన విద్యుత్తును అందించి,రైతుల పంటలను కాపాడాలని సిపిఐ ఆధ్వర్యంలో దేవరకొండలోని విద్యుత్ శాఖ ఏడి కార్యాలయము నందు శుక్రవారం ధర్నా నిర్వహిస్తున్నట్లు నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రానికి చెందిన సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.ఆయన మాట్లాడుతూ ఉదయం 11 గంటలకు ధర్నా ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.ప్రతి గ్రామం నుండి రైతులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

# మూసాపేట్‌లో ఘనంగా మహాగణేశునికి పూజలు:

**జనసముద్రం న్యూస్ కూకట్ పల్లి ప్రతిథినిధి సెప్టెంబర్ 24**



భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించిన పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్,
మేడ్చల్ మల్కాజిగిరి : మూసాపేట్ డివిజన్‌లోని నవ యువక అసోసియేషన్స్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ గణేశుని విగ్రహానికి బుధవారం పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ , బండి రమేష్ ప్రత్యేక పూజలులి నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. విఘ్నాలను తొలగించే గణనాథుడి ఆశీస్సులతో కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల్లో ఐక్యత, సోదరభావం పెంపొందించడంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని, యువత భక్తి, సేవా కార్యక్రమాలతో ముందుకు రావడం అభినందనీయమని బండి రమేష్ అన్నారు. మూసాపేట్‌లో ప్రతి సంవత్సరం వినాయక చవితి వేడుకలను ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నవ యువక అసోసియేషన్స్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ మాట్లాడుతూ, వినాయకుడి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవడంతో పాటు సామాజిక ఐక్యతను చాటిచెప్పే విధంగా వేడుకలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. వినాయక చవితి సందర్భంగా నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలు, భక్తి కార్యక్రమాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు యువతలో ఐక్యతకు దోహదపడుతున్నాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, నవ యువక అసోసియేషన్స్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయక మండపాలను సందర్శించిన మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి

**మల్కాజిగిరి23 సెప్టెంబర్ (జనసముద్రం న్యూస్):**



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయకనగర్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి కాకతీయ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించారు.
శ్రీ సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం గణనాథుడి ఆశీస్సులు తీసుకుని భక్తులతో కలిసి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.
అనంతరం మౌలాలి కామన్ వద్ద సుమారు 40 సంవత్సరాలుగా ఏర్పాటు చేస్తున్న వినాయక విగ్రహాన్ని కూడా క్యానం రాజ్యలక్ష్మి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ విగ్రహాన్ని బీజేపీ నాయకుడు లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ కాకతీయ నగర్ నూతన అధ్యక్షుడు జగదీష్ చారి, పార్టీ కార్యకర్తలు ఓం ప్రకాష్, మల్లేష్ యాదవ్, సాయి సురేష్, గోపాల్, జ్యోతిర్మయి, సుమలత, సుఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గణనాథుడి వీడ్కోలు వేడుకలు.

**జన సముద్రం న్యూస్ ,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 23 .**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, వివిధ గ్రామాల్లో జరుపుకుంటున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ముగింపు దశకు చేరుకోవడం జరిగింది. భక్తిశ్రద్ధలతో మహిళలు, యువతులు, యువకులు, గ్రామస్తుల సహాయ సహకారాలతో నవరాత్రులను భక్తిశ్రద్ధలతో, నిత్య పూజలతో, రంగురంగుల అలంకరణలతో, విశేష పూజలను గణనాథుడు అందుకోవడం జరిగింది. వేడుకలు తుది ఘట్టానికి చేరుకోవడంతో పినపాక మండల కేంద్రంలోని గణపతి మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని తన్నీరు శ్రీనివాసరావు (కిరాణం) కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో, ఉత్సవ కమిటీ నిర్వాహకుల సహకారంతో సుమారు 1000 మంది పైచిలుకు భక్తులకు గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం నవరాత్రి పూజలు అందుకున్న పవిత్రమైన గణనాధుని లడ్డు ప్రసాదాన్ని వేలంపాట నిర్వహించగా.. పినపాక గ్రామానికి చెందిన వడియాల సునీల్ కుమార్ 35000/- రూపాయలకు, కలశాన్ని ఇదే గ్రామానికి చెందిన గోగిరెడ్డి సమ్మిరెడ్డి 42000/- రూపాయలకు సొంతం చేసుకున్నారు. అనంతరం మహిళలకు మాత్రమే నిర్వహించిన లక్కీ డ్రా లో గెలుపొందిన విజేతలకు బహుమతులతో పాటు, పోటీలో పాల్గొన్న ఇతర మహిళలకు ప్రోత్సాహక బహుమతులను పినపాక గ్రామస్తుడు సంకా శ్రీనివాసరావు అందజేశారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను ఆధ్యాత్మికతతో పాటు సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అన్నదానం చేయడం ద్వారా సమాజంలో సేవాభావం, ఐక్యత మరింత పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో సంకీర్త్ , ఆర్ ఐ శ్యాంసుందర్, స్థానిక సర్పంచ్ అరిగెల అలివేలు, రెవిన్యూ, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ,ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు జన్మదిన వేడుకలు

## మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం

**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, బుధవారం, సెప్టెంబర్ 23:-**




మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు మోదుగు సుధీర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి మోదుగు సుధీర్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మోదుగు సుధీర్ బాబుకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. నాయకులు, కార్యకర్తల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, గాంధీ పదం కన్వీనర్ పాసెంజర్ పార్టీ కోటేశ్వరరావు, జిల్లా సెక్రటరీ బాలకృష్ణ, సొసైటీ మాజీ చైర్మన్ యార్లగడ్డ చిన్న నరసింహ, శివాలయం చైర్మన్ శీను, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాసరావు, గ్రామ శాఖ అధ్యక్షులు తోటపల్లి స్వామి, రావినూతల సర్పంచ్ బుక్య బద్రునాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వరరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మతోటి జనప్రియ కుమార్, గ్రామ కాంగ్రెస్ నాయకులు జట్టం పుల్లయ్య, సీనియర్ నాయకులు కృష్ణయ్య, ఆర్నో అంతటి వెంకటేశ్వర్లు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాంతి నిలయంలో "దొండపాటి అనీషా" జన్మదిన వేడుకలు

**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, బుధవారం, సెప్టెంబర్ 23:-**



మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన సిపిఎం మండల కమిటీ సభ్యులు దొండపాటి సత్యనారాయణ కుమార్తె దొండపాటి సత్యనారాయణ స్వరూపల దంపతుల కుమార్తె అనిషా పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రంలో గల శాంతి నిలయంలోనే మానసిక వికలాంగుల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత కేక్ ను కట్ చేసింది. అనంతరం మానసిక వికలాంగులకు అనిషా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కేక్ ను కట్ చేసి మానసిక వికలాంగులకు పంపిణీ చేసింది. ఈ సందర్భంగా అనిషా పెద్దనాన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రావినూతల గ్రామ సర్పంచ్ భూక్య బద్రు నాయక్, దొండపాటి సత్యనారాయణ మాట్లాడుతూ... మానసిక వికలాంగుల కేంద్రంలో అనిషా పుట్టినరోజు వేడుకలు నిర్వహించటం అభినందనీయమన్నారు. మానసిక వికలాంగులకు శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ ఆల్ఫీ, ఆమె మిత్ర బృందం అందిస్తున్న సేవలకు విలువ కట్టలేమన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను శాంతి నిలయంలో వదిలేసి వెళ్తుంటే ఆల్ఫీ బృందం వారికి సేవలు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం కూడా ఇటువంటి సేవా సంస్థలకు ఆర్థికంగా సహకారం అందించాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా మానసిక వికలాంగులకు ఆల్ఫీ బృందం సేవలు అందిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు మానవతా దృక్పథంతో చేయూతనందించాలని కోరారు. అనిషా పుట్టినరోజు వేడుకలను శాంతి నిలయంలోనే మానసిక వికలాంగుల మధ్య జరుపుకోవడం తమకు ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో రావినూతల మాజీ సర్పంచ్ గోగులోత్ పంతు, సిఐటియు మండల కన్వీనర్ గుగులోత్ నరేష్, బి ఆర్ ఎస్ సోషల్ మీడియా జిల్లా నాయకులు మూడావత్ సైదా, బి ఆర్ ఎస్ యువజన నాయకుడు తుడుం మహేష్, తెలంగాణ రైతు సంఘం రావినూతల గ్రామ అధ్యక్ష కార్యదర్శులు షేక్ నన్నే సాహెబ్, ఎర్రగాని నాగరాజు, రావినూతల గ్రామ పంచాయతీ కార్యదర్శి దామాల వినోద్, సిపిఎం నాయకులు కొంగర గోపి, కొమ్మినేని పిచ్చయ్య, గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్స్ మండల అధ్యక్షుడు మరీదు పుల్లయ్య, ఏఎన్ఎం ఎర్రగాని కృష్ణవేణి, శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ ఆల్ఫీ, ఆమె బృందం తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి--వేవ్‌రాక్ మధ్య ప్రత్యేక బస్ లేన్‌పై ట్రయల్ రన్

**జనసముద్రం న్యూస్ కూకట్ పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 24**



హైదరాబాద్ పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించి, బస్సుల రాకపోకలను వేగవంతం చేసే లక్ష్యంతో కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ) నుంచి వేవ్‌రాక్ వరకు టీజీఎస్‌ఆర్టీసీ, ఐటీ కంపెనీల బస్సులకు ప్రత్యేక లేన్ ఏర్పాటు చేసే అవకాశాలపై ట్రయల్ రన్ నిర్వహించారు.
రవాణా శాఖ, టీజీఎస్‌ఆర్టీసీతో గతంలో జరిగిన చర్చలకు కొనసాగింపుగా ఈ ట్రయల్ రన్ చేపట్టారు. రోడ్డు, నగర ప్రణాళిక నిపుణులతో కలిసి ట్రాఫిక్ ప్రవాహం, రహదారి సామర్థ్యం, ప్రత్యేక బస్ లేన్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. బస్సులు వేగంగా ప్రయాణించేలా తక్కువ స్టాప్‌లతో ప్రత్యేక బస్ సదుపాయం కల్పించే అంశాన్ని కూడా పరిశీలించారు. అదేవిధంగా పీక్ అవర్స్‌లో జేఎన్‌టీయూ--బయోడైవర్సిటీ కారిడార్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, వాహనాల రాకపోకల తీరును కూడా అధికారులు పరిశీలించారు. ట్రయల్ రన్‌లో సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సున్‌ప్రీత్ సింగ్ ఐ పి ఎస్ డీసీపీ ట్రాఫిక్--×× శ్రీమతి శేషాద్రిని రెడ్డి ఈ ఈ పి ఎస్ టీజీఎస్‌ఆర్టీసీ ఈడీ శ్రీధర్, ఎస్‌సీఎస్‌సీ సీఈఓ శ్రీ నావెద్ ఆలమ్ ఖాన్ తదితర అధికారులు, సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు..

# కడ్తాల్ విద్యుత్ కార్యాలయంలో కనిపించని సమాచార హక్కు బోర్డు

- "మాకు ఆదేశాలు లేవు" అంటున్న అసిస్టెంట్ ఇంజినీర్ నరేందర్
- సమాచార హక్కు కార్యకర్త శ్రీకాంత్ గుప్తా పరిశీలనలో వెలుగులోకి

**కడ్తాల్ న్యూస్ (సెప్టెంబర్ 23)జనసముద్రం**




కడ్తాల్ విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన సమాచార హక్కు చట్టానికి సంబంధించిన సమాచార బోర్డు కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రజలకు అవసరమైన వివరాలు స్పష్టంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, కడ్తాల్ విద్యుత్ కార్యాలయంలో ఆ వివరాలు ప్రదర్శించారా అనే అంశంపై సమాచార హక్కు కార్యకర్త శ్రీకాంత్ గుప్తా పరిశీలన చేపట్టారు.
ఈ సందర్భంగా కార్యాలయంలో సమాచార హక్కు బోర్డు కనిపించకపోవడంపై అసిస్టెంట్ ఇంజినీర్ నరేందర్‌ను వివరణ కోరగా, "మాకు ఆదేశాలు లేవు" అని సమాధానం ఇచ్చినట్లు శ్రీకాంత్ గుప్తా తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారాన్ని పారదర్శకంగా అందుబాటులో ఉంచడం అధికారుల బాధ్యతలో భాగమని ఆయన పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టానికి సంబంధించిన వివరాలు, ప్రజా సమాచార అధికారి పేరు, హోదా, దరఖాస్తు విధానం తదితర వివరాలను కార్యాలయంలో ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా ప్రదర్శించాల్సిన అవసరం ఉందన్నారు."మాకు ఆదేశాలు లేవు" అనే సమాధానంపై ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాలి. కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచేలా తగిన చర్యలు తీసుకోవాలి అని సమాచార హక్కు కార్యకర్త శ్రీకాంత్ గుప్తా కోరారు.

# రైతుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

## -రిజిస్ట్రేషన్ కు ఈనెల 30 చివరి:- ఏఈఓ సాయితేజ

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 23: డిండి :-**



రైతుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని ఏఈఓ సాయి తేజ సూచించారు.నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని రామంతపూర్ గ్రామంలో బుధవారం ఏఈఓ సాయితేజ ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించి రైతులకు రిజిస్ట్రీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగా పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు కూడా ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలి తెలిపారు.ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకొని వారికి యూరియా బుక్ అవ్వట్లేదని గుర్తు చేశారు.ఫార్మర్ రిజిస్ట్రీ లేకుంటే భవిష్యత్తులో వరి,పత్తి,కంది పంటలను మద్దతు ధరకు అమ్ముకోలేరని,బ్యాంకుల ద్వారా పంట రుణాలు పొందడానికి కూడా ఫార్మర్ ఐడి ఉపయోగపడుతుందని వివరించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు మరియు సబ్సిడీలు ఇతర వ్యవసాయ సంబంధిత సేవలకు ఫార్మర్ ఐడి ముఖ్యమవుతుందని వెల్లడించారు.

# గణేష్ ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్ పట్వారీ శశిధర్

**జనసముద్రం న్యూస్ కూకట్ పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 24**



కూకట్పల్లి ఆల్విన్ కాలనీ పరిధిలో అన్నదానం కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్ తో కలిసి పాల్గొన పట్వారీ శశిధర్
ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని "పిజేఆర్ నగర్" పరిధిలో శ్రీ బాల వినాయక యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మరియు కాలనీవాసుల ఆహ్వానంమేరకు ముఖ్యఅతిధి "శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి" శ్రీ వి. జగదీశ్వర్ గౌడ్ గారితో కలిసి "ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు" పట్వారీ శశిధర్ గణేష్ ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ మరియు అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.జగదీశ్వర్ గౌడ్ తో కలిసి పట్వారీ శశిధర్ గారు ఉత్సవాల్లో పాల్గొనడంతో స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, యువత మరియు భక్తులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం స్థానిక డివిజన్ సీనియర్ నాయకులు, కాలనీ పెద్దలు మరియు భక్తులతో కలిసి జగదీశ్వర్ గౌడ్ గారు గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని, ఆశీర్వాదాలు పొందారు.
ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో భక్తి, ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేలా కొనసాగాలని ఆకాంక్షించారు. గణేష్ మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు, స్థానికులు సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.నిమజ్జనం సమయంలో కుడా తగిన జాగ్రత్తలు తీస్కొని సురక్షితంగా ఉండాలి కోరారు..
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు క్యాటరింగ్ వాసు, గోపి, శ్రీపాద్, చరణ్, నవీన్, వినయ్, శేషు, శ్రీనివాస్, నర్సింహా, నాగన్న, నాన్ని మరియు మహిళలు, కాలనీవాసులు, యువకులు, భక్తులు టీం పట్వారీ తదితరులు పాల్

# సేవే లక్ష్యం.. చీరల పంపిణీ చేపట్టిన కంద శివరాణి

**కందుకూరు న్యూస్ ( సెప్టెంబర్ 23 ) జనసముద్రం**




సాయిరెడ్డిగూడ గ్రామ లో వినాయక నిమజ్జనం సందర్భంగా సాయిరెడ్డిగూడ మాజీ వార్డు మెంబర్ కంద శివరాణి ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు అందజేసి, వారి పట్ల తనకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు.
ఈ సందర్భంగా కంద పెద్ద నర్సింహ మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. పేదలు, మహిళలకు అండగా నిలుస్తూ సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా భవిష్యత్‌లోనూ సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.
వినాయక నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం పట్ల మహిళలు, గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. చీరలు అందుకున్న మహిళలు కంద శివరాణికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

## గుడివాడలో వైభవంగా ముగిసిన గణపతి నవరాత్రి మహోత్సవాలు...శోభాయమానంగా సాగిన నిమజ్జన ఊరేగింపులు...భక్తులతో కలిసి సందడి చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- శ్రీ విఘ్నేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు.... మార్కెట్ సెంటర్ లో నుదుటన రిబ్బన్ ధరించి భారీ వర్షంలో సైతం ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే
- తీన్మార్ డబ్బులు కొడుతూ... భక్తులు, కూటమి శ్రేణులను ఉత్సాహపరిచిన ఎమ్మెల్యే రాము
- రాజేంద్రనగర్ స్వగృహం వద్ద కుటుంబంతో కలిసి గణపయ్యకు వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే రాము
- స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి....
- గుడివాడ వైభవాన్ని చాటేలా ఊరేగింపులు జరుగుతున్నడం సంతోషకరం:ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**జన సముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.23.**





గణపతి నవరాత్రి మహోత్సవాలు వైభవంగా ముగిసి, స్వామివారి నిమజ్జన ఊరేగింపులు శోభాయమానంగా నిర్వహించడం సంతోషంగా ఉందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హర్షం వ్యక్తం చేశారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

గుడివాడ పట్టణంలో వాడవాడలా నిర్వహించిన శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవాలు వైభవంగా ముగిశాయి. గణపయ్యకు వీడ్కోలు పలుకుతూ పట్టణంలో నిర్వహించిన నిమజ్జన ఊరేగింపులు శోభాయమానంగా సాగాయి. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము భక్తులు, కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు.

ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మార్కెట్ ప్రాంగణంలోని శ్రీ వినాయక స్వామివారి దేవస్థానంలో నిర్వహించిన గణపతి నవరాత్రి మహోత్సవాల ముగింపు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నాయకులు పాల్గొన్నారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపు రథంపైకి చేర్చారు.

నిమజ్జన ఊరేగింపులో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గణపతి నవరాత్రుల రిబ్బన్‌ను నుదుటన ధరించి కూటమి నాయకులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. తీన్మార్ డప్పుల సందడి, శక్తి వేషాలు, చిత్రవిచిత్ర వేషధారణలు ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పట్టణంలోని ప్రధాన రహదారుల మీదుగా సాగిన ఊరేగింపు ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.

రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్వగృహం వద్ద ఆయన కుటుంబ సభ్యులు కూడా నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్నారు. ప్రధాన వీధుల్లో భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపయ్యకు ఘనంగా వీడ్కోలు పలికారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. స్వామివారి ఆశీస్సులతో గుడివాడలో వాడవాడలా నిర్వహించిన గణపతి నవరాత్రి మహోత్సవాలు వైభవోపేతంగా ముగిశాయని అన్నారు. గణపయ్యకు వీడ్కోలు పలుకుతూ గుడివాడ వైభవాన్ని చాటేలా నిమజ్జన ఊరేగింపులు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. పెద్ద ఎత్తున జరుగుతున్న నిమజ్జన వేడుకల్లో ప్రజలతో కలిసి పాల్గొనడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

అంతకుముందు మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామివారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్వామివారి నిమజ్జన ఊరేగింపును ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో స్టేడియం వైస్ చైర్మన్ ఎలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాటర్గడ్డ రవి, గోర్జి సత్యనారాయణ, టిడిపి పట్టణ అధ్యక్షులు పంద్రాజు సాంబయ్య, చేకూరు జగన్మోహన్రావు, పంచకర్ల మహేష్. వేణుగోపాల స్వామి గుడి చైర్మన్ అంగడాల సతీష్, రామ్ జనసేన నాయకులు, బిజెపి నాయకులు, మరియు టిడిపి నాయకులు మరియు యువత పాల్గొన్నారు

## రెగ్యులర్ చేయాలంటూ కాంట్రాక్ట్ నర్సుల ర్యాలీ

- ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23:**





కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న నర్సులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మాచర్లలో కాంట్రాక్ట్ నర్సులు ర్యాలీ నిర్వహించారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలందిస్తున్న తమకు ఉద్యోగ భద్రత లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వ వైద్య సేవల్లో కీలక పాత్ర పోషిస్తూ రోగులకు నిరంతరం సేవలు అందిస్తున్నప్పటికీ తమను కాంట్రాక్ట్ ఉద్యోగులుగానే కొనసాగించడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నర్సులు తెలిపారు. తక్కువ వేతనాలు, ఉద్యోగ భద్రత లేకపోవడం, భవిష్యత్తుపై అనిశ్చితి తమను వేధిస్తున్నాయని పేర్కొన్నారు.

కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించామని, ప్రభుత్వ వైద్య వ్యవస్థలో తమ సేవలను గుర్తించి న్యాయం చేయాలని కోరారు.

సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు అర్హతలు, సర్వీసు కాలాన్ని పరిగణనలోకి తీసుకుని కాంట్రాక్ట్ నర్సులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

అనంతరం నినాదాలు చేస్తూ తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. తమ సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చూపాలని వారు కోరారు.

## అక్టోబర్ 7న చలో అమరావతి ఎమ్మార్పీఎస్ పిలుపునిచ్చిన దండోరా నాయకుల

**జనసముద్రం న్యూస్23/9/2026**





శ్రీసత్య సాయి జిల్లా2026 సెప్టెంబరు 23వ తేదీ బుధవారం తెలుగు వార్త న్యూస్
శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రంలోని సాయి ఆరామ ఆవరణంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా కోకన్వీనర్ బండ్లపల్లి నరసింహులు
సీనియర్ నాయకులు ఫోటో సాయి అమడగూరు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మహాజన సోషలిస్ట్ పార్టీ ఆమడగూరు మండల యనమల గంగులప్ప
ఆధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మహాజన సోషలిస్ట్ పార్టీ ఎంఎస్పి చలో అమరావతి సదస్సుకు విజయవంతం చేయాలని
సమీక్ష సమావేశం నిర్వహించారు
ఈ సమావేశంలో బండ్లపల్లి నరసింహులు
ఎస్టిడి నరసింహులు ఫోటో స్టూడియో సాయి రామయ్యయనమల గంగులప్ప ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ2026 అక్టోబర్ ఏడో తేదీ చలా అమరావతి విజయవంతం పిలుపునిచ్చారు అదే విధంగా పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి బుక్కపట్నం కొత్తచెరువు నల్లమాడ ఓబులదేవ చెరువు అమడగూరు
ఈ ఆరు మండలాల నుండి ఒక్కొక్క మండలం నుండి మండల నూతన కమిటీలు
అధ్యక్షులు మహాజన మహాజన సోషలిస్ట్ పార్టీ ఎంఎస్పి మండల కమిటీ
మండలంలోని గ్రామ కమిటీలు అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు
ఒక్కొక్క మండలం నుండి 30 మంది మండల కమిటీ చలో వరంగల్ సదస్సుకి తరలిరావాలని పిలుపునిచ్చారు
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి
జాతీయ నాయకులు పద్మశ్రీ అవార్డు పొందిన మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకే
ప్రతి మండలం నుండి
మండల కమిటీ గ్రామ కమిటీలు అందరూ తరలిరావాలని
తెలిపారు
ఈ కార్యక్రమంలో
ఆరు మండలాల మండల నాయకులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పెనుగొండలో పడకేసిన పారిశుధ్యం

- రహదారి పైనే చెత్త డంపింగ్
- దుర్వాసనతో ప్రజలకు ఇబ్బందులు
- స్పందించని సంబంధిత అధికారులు

**పెనుగొండ సెప్టెంబర్ 23 జనసముద్రం ప్రతినిధి ధనంజయ్**



పశ్చిమగోదావరి జిల్లా వాసవి పెనుగొండలో పారిశుధ్య నిర్వహణ గాడి తప్పిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధాన రహదారి పక్కనే చెత్తను డంపింగ్ చేస్తుండటంతో పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. చెత్త కుప్పల నుంచి వెలువడుతున్న దుర్వాసనతో స్థానికులు, రహదారిపై ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

చెత్తను ఎప్పటికప్పుడు తరలించకపోవడంతో క్రమంగా కుప్పలు పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. వర్షాలు కురిస్తే చెత్తతో పాటు మురుగునీరు రహదారిపైకి చేరే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దోమలు, ఈగలు పెరిగి పరిసర ప్రాంతాల్లో అనారోగ్య పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని అంటున్నారు.

రహదారులపై చెత్త డంపింగ్‌కు అడ్డుకట్ట వేసి, చెత్తను క్రమం తప్పకుండా తరలించడంతో పాటు పారిశుధ్య చర్యలను ముమ్మరం చేయాలని స్థానికులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## తుపాన్ ప్రభావంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి

**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, సెప్టెంబర్ 23,**




ఏలూరు జిల్లా, పోలవరం తుపాన్ ప్రభావంతో భారీ వర్షాలు, ఈదురుగాలులు కొనసాగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్, పోలవరం నియోజకవర్గ టీడీపీ నాయకురాలు కొవ్వాసు జగదీశ్వరి సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, చెట్లు, విద్యుత్ స్తంభాలు, పాత భవనాలకు దూరంగా ఉండాలని కోరారు. రైతులు పంట పొలాల్లో జాగ్రత్తలు పాటించాలని, తెగిపడిన విద్యుత్ వైర్లను తాకకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. వాగులు, వంకలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అధికారులు జారీ చేసే సూచనలు, అధికారిక వాతావరణ సమాచారాన్ని మాత్రమే ప్రజలు విశ్వసించాలని కోరారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యమని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి అధికార యంత్రాంగానికి సహకరించాలని జగదీశ్వరి విజ్ఞప్తి చేశారు.

## తుఫాన్ ప్రభావంతో పాఠశాలలకు సెలవు




**భీమవరం సెప్టెంబర్ 23 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పశ్చిమగోదావరి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు 24/ 09/2026 వ తేదిన సెలవు ప్రకటించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. పశ్చిమగోదావరి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## వర్షంలో సైతం వీఆర్ఏల సమ్మె!




**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.23.**

మండలంలోని గ్రామ రెవిన్యూ సహాయకులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం వర్షంలో సైతం సమ్మె చేశారు. వీఆర్ఏల ఉద్యమానికి సీపీఎం మండల నాయకుడు పిడుగు దేవసహాయం మద్దతు ఇచ్చారు. కార్యక్రమంలో వీఆర్ఏల సంఘ గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు ఉడుముల రవికుమార్, ఆ సంఘ నాయకులు చార్లెస్, కిరణ్, ఫైజుల్లా, ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల స్కీట్ టీమ్‌కు కాంస్యం

**పరినాజ్ ధలివాల్, మహేశ్వరి చౌహాన్, రైజా ధిల్లాన్‌లకు ప్రధాని అభినందనలు**



మహిళల స్కీట్ టీమ్ విభాగంలో కాంస్య పతకం సాధించిన పరినాజ్ ధలివాల్, మహేశ్వరి చౌహాన్, రైజా ధిల్లాన్‌లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు.

వారి ఏకాగ్రత, కచ్చితత్వం, సమష్టి కృషి భారత క్రీడారంగానికి మరో గర్వకారణమైన క్షణాన్ని అందించాయని ప్రధాని పేర్కొన్నారు. రాబోయే పోటీల్లోనూ వారు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## సాయిబాబా ఆలయం వద్ద కలశం కైవసం చేసుకున్న హాలియా క్లబ్ అధ్యక్షులు

హాలియా: హాలియా పట్టణంలోని సాయిబాబా ఆలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో హాలియా క్లబ్ అధ్యక్షులు పొట్టుముత్తు వెంకటేష్ గుప్తా కలశాన్ని కైవసం చేసుకున్నారు.

ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులు, నిర్వాహకులు ఆయనకు అభినందనలు తెలిపారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం

- ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం
- ఈ నెల 24న శ్రీ కస్తూరిబాయి కళాక్షేత్రంలో వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ ఎంఎస్‌ఎంఈ గ్రోత్ వర్క్‌షాప్
- ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఉత్పత్తి, మార్కెటింగ్, రుణాలు, డిజిటల్ సేవలపై అవగాహన
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

**నెల్లూరు, సెప్టెంబర్ 23: జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ( ఎమ్మెస్ ఎం ఈ ) అభివృద్ధికి తోడ్పడే లక్ష్యంతో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన నెల్లూరులోని శ్రీ కస్తూరిబాయి కళాక్షేత్రంలో "వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ ఎంఎస్‌ఎంఈ గ్రోత్ వర్క్‌షాప్" నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లా పరిశ్రమల కేంద్రం, ఏపీఐఐసీ, డీఆర్‌డీఏ, మెప్మా, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఏపీఎంఐపీ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ వర్క్‌షాప్‌లో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ఎంఎస్‌ఎంఈల ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఉపయోగపడే విధంగా వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఉత్పత్తి విధానాలు, మార్కెటింగ్ అవకాశాలు, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు, డిజిటల్ సేవలు తదితర అంశాలపై నిపుణులతో సెమినార్లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

అలాగే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవసరమైన సమాచారం, మార్గదర్శకత్వం అందించేందుకు ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయడంతో పాటు వివిధ శాఖలు, సంస్థలకు సంబంధించిన స్టాళ్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

తద్వారా పారిశ్రామిక రంగంలోకి ప్రవేశించాలనుకునే వారికి అవసరమైన సమాచారం ఒకే వేదికపై అందుబాటులోఉండేలాచర్యలుచేపట్టనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేయడంతో పాటు ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ వర్క్‌షాప్‌ను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ఎంఎస్‌ఎంఈలు, స్వయం సహాయక సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# జిల్లా ఆర్యవైశ్య మీడియా కమిటీ వైస్ చైర్మన్ గా ఓరుగంటి



**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 23**

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 204 ఏ రీజనల్ చైర్మన్ గాసేవలందిస్తున్న ఓరుగంటిచెన్నకేశవరావునుపల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ వైస్ చైర్మన్ గా నియమిస్తూపల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చందోలు వికేఎస్ ప్రకాష్ రావు బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. 2026-2028 రెండు సంవత్సరాలు పదవిలో కొనసాగనున్నట్లు పేర్కొన్నారు.

పదవీకాలంలో ఆర్యవైశ్య సంఘం ఆశయ సాధనకోసంఆర్యవైశ్యులను చైతన్యపరిచే విధంగా పనిచేయాలని చెన్నకేశవరావుకు ప్రకాష్ రావు సూచించారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యుల ఆర్థిక, సామాజిక, రాజకీయ వైభవాన్ని పెంపొందించి, ఆర్యవైశ్యులను జాగృతం చేయడంలో త్రికరణ శుద్ధిగా కృషి చేయాలన్నారు. చెన్నకేశవరావు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం మీడియా కమిటీ వైస్ చైర్మన్ గా తనను ఎంపిక చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. చెన్నకేశవరావును పలువురు ఆర్యవైశ్యులు, జర్నలిస్టులు పట్టణ ప్రముఖులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజాప్రతినిధుల సేవలు ఎనలేనివి ఎమ్మెల్యే అంజిబాబు





**భీమవరం సెప్టెంబర్ 23 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

ప్రజల చేత ఎన్నుకోబడిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల సేవలు ఎనలేనివని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులను బుధవారం సత్కరించారు.

ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఇప్పటికే సర్పంచుల పదవీకాలం ముగిసిందని, ఈనెల 24తో ఎంపీటీసీలు, జడ్పీటీసీల పదవీకాలం ముగియనుందన్నారు. మండలంలోని గ్రామాల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రజా ప్రతినిధులు పని చేయాలని సూచించారు.

అనంతరం సభ్యులను సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

# అన్నదానం కొరకు ఐదు బస్తాలు బియ్యం విరాళం

## ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం




**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 23**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్ద ఊరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం అన్నదానం కొరకు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం ఐదు బస్తాల జిలకర మసూర బియ్యం విరాళంగా అందించారు జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం అనుబంధ ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం గత ఐదు సంవత్సరాలుగా అనుబంధం ఏర్పరచుకొని అన్నదానం కొరకు ప్రతి నెల నిత్యవసర సరుకులను మరియు బియ్యం విరాళం గా అందిస్తూ ఆశ్రమం అనుబంధ సంస్థగా మొదటగా గుర్తింపు పొంది ఉన్నారని జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం వర్కింగ్ మేనేజర్ దట్టం రఘురామయ్య తెలిపారు ఆశ్రమం లో ఆకలి తీర్చుకుంటున్న ప్రతి ఒక్కరు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందానికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# కోట నెమలిపురిలో 11వ ప్రపంచ ఆయుర్వేద దినోత్సవ డాక్టర్ ఆర్ శ్రీనివాస్




**(జన (సముద్రం )(నాయక్ )( రాజుపాలెం)**

మండలం కోట నెమలిపురి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల నందు మరియు ఎస్సీ కాలనీ లో పై అధికారులు రోణంకి గోపాలకృష్ణ డైరెక్టర్ ఏం శేఖర్ రాజు ప్రాంతీయ ఉపసంచాలకులు ఆదేశానుసారం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో 11వ ప్రపంచ ఆయుర్వేద దినోత్సవవేడుకలు సందర్భంగా ధన్వంతరి జయంతిని గ్రామ పెద్దలతో కలిసి ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి రామారావు సాని కొమ్ము రమణారెడ్డి వెంకటేశ్వర్లు సాంబశివారెడ్డి పాల్గొన్నారు ఎస్సీ కాలనీ నందు ఆయుర్వేదం పైన అవగాహన సదస్సు మరియు వైద్య శిబిరం నిర్వహించి డాక్టర్ ఆర్ శ్రీనివాస మాట్లాడుతూ మన వంటగది ఒక పెద్ద ఔషధాలు గని అని ఆయుర్వేద రహస్యాలను తెలుసుకుందాం సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందుదాం అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగాలిఆరోగ్యకరమైన రేపటికోసం ఆయుర్వేదం కాబట్టి అందరూ అవసరం ఉన్నవారు ఆయుర్వేదం మందులను వాడుకొని ఆరోగ్యం పంతులుగా ఉండాలని తెలియపరచి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదామ్ ఏసుబాబు కష్టాల పద్మమ్మ రాణి డానియల్ కృష్ణవేణి కాలనీ పెద్దలు మరియు సిబ్బంది ఎస్ లక్ష్మీనారాయణ కాంపౌండర్ పాల్గొన్నారు

# చెక్కులను అందించిన ఎమ్మెల్యే కామినేని







**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పండు బాబు సెప్టెంబర్ 23:**

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలంలో గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ వరహాపట్నం గ్రామములో తమ నివాసం వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి హాస్పిటల్ బిల్స్ నిమిత్తం మంజూరైన చెక్కులను లబ్దిదారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**లబ్దిదారుల పేర్లు:**

కోరుకొల్లు గ్రామస్థులు
ఉలిసి సత్యవతి కి రూ. 2,66,415/-
కైకలూరు గ్రామస్థులు
పట్టపు నాగేశ్వరావు కి రూ. 84,037/-
**కానుకొల్లు గ్రామస్థులు**
ఎల్లమెల్లి పార్వతి కి రూ. 56,728/-
**పెరికేగూడెం గ్రామస్థులు**
భట్రాజు గణేష్ కి రూ. 72,254/-
**తామరకొల్లు గ్రామస్థులు**
గంగుల శ్యామలరాజు కి రూ. 45,580/-
చిన్న తాడినాడ పంచాయతీ
విభరాంపురం గ్రామస్థులు
పామర్తి గంగయ్య కి రూ. 43,584/-
**కొచ్చెర్ల గ్రామస్థులు**
బోయిన గౌతమి సాయి కి రూ. 37,534/-
**ఆచవరం గ్రామస్థులు**
మాడపాటి దుర్గ కి రూ. 37,205/-
**కైకలూరు గ్రామస్థులు**
ఆగోళ్ళ నాగ జ్యోతి కి రూ. 30,786/-
**వైవాక గ్రామస్థులు**
దేవిశెట్టి హర్ష వర్ధన్ కి రూ. 25,000/-
**గోపాలపురం గ్రామస్థులు**
చిర్ల చంటమ్మ కి రూ. 23,920/-
**పెరికేగూడెం గ్రామస్థులు**
గునిశెట్టి వెంకట దాసు కి రూ. 19,560/-

12 లబ్దిదారులకు గాను రూ. 7,22,517/- లు మంజూరైనవి.

# జర్నలిస్టుల హౌసింగ్ స్కీమ్‌పై సీఎం సానుకూలం : మంత్రి నారాయణ

## సీఆర్‌డీఏ కమిషనర్, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శితో వెంటనే మాట్లాడుతా : నారాయణ

**నెల్లూరు,సెప్టెంబర్ 23: జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

అమరావతి జర్నలిస్టుల హౌసింగ్ స్కీమ్‌కు త్వరితగతిన పరిష్కారం చూపే దిశలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు సానుకూలంగా ఉన్నారని పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేసారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ అంశంపై సీఆర్‌డీఏ కమిషనర్‌తో పాటు పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శితో వెంటనే మాట్లాడి హౌసింగ్ స్కీమ్‌పై తగిన కార్యాచరణ చేపడతామని మంత్రి తెలిపారు.

ముఖ్యమంత్రి మార్గనిర్దేశకత్వంలో ఆయన ఆలోచనల మేరకు కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళతామని వివరించారు.

బుధవారం విజయవాడ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అమరావతి జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ ప్రతినిధులు నారాయణను కలిసారు.సొసైటీ సభ్యుల గృహ నిర్మాణానికి సంబంధించిన పెండింగ్ అంశాలను వివరించారు. సుప్రీంకోర్టు మాజీ రిజిస్ట్రార్ జనరల్ నుంచి పొందిన న్యాయ నిపుణుల అభిప్రాయాన్ని మంత్రికి సమర్పించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం జారీ చేసిన జీఓ ఎంఎస్ నంబర్ 107, దాని అమలుకు సంబంధించిన విధివిధానాలు, హౌసింగ్ స్కీమ్‌పై తొలిగిపోయున న్యాయపరమైన అపోహలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. హౌసింగ్ స్కీమ్‌కు సంబంధించి జారీ అయిన అన్ని జిఓలను పురపాలక పట్టణాభివృద్ధి



శాఖే విడుదల చేసిందని, ప్రస్తుతం అమలు బాధ్యత కూడా ఆ శాఖపైనే ఉందని పత్రికా ప్రతినిధులు నారాయణ దృష్టికి తీసుకువెళ్లారు.

సొసైటీ ప్రతినిధుల వివరాలను విన్న మంత్రి నారాయణ,ఈ అంశాన్ని సంబంధిత అధికారులతో వెంటనే చర్చించి ముందుకు తీసుకెళ్లతామని స్పష్టం చేశారు. సీఆర్‌డీఏ కమిషనర్‌తో మాట్లాడటంతో పాటు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శితో కూడా చర్చిస్తానని తెలిపారు. పాత్రికేయుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, తమది జర్నలిస్టు స్నేహపూర్వక ప్రభుత్వమని మంత్రి పేర్కొన్నారు. అమరావతి రాజధాని నిర్మాణంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో కీలకమని నారాయణ అన్నారు. రాజధాని నిర్మాణం వేగంగా ముందుకు సాగుతున్న సమయంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ముఖ్యమని, వారి సంక్షేమానికి సంబంధించిన అన్ని అంశాలను సానుకూలంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ఈ అంశంపై గతంలోనే మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, ఐ అండ్ పీఆర్ డైరెక్టర్ విశ్వనాథన్ సొసైటీ ప్రతినిధులతో జరిపిన చర్చల్లో సానుకూల వైఖరి వ్యక్తం చేశారు. సంబంధిత శాఖల సమన్వయంతో ముందుకు వెళ్లే అవకాశాలను వారు వివరించారు. ఇప్పటి వరకు జరిగిన పరిణామాలకు కొనసాగింపుగా మంత్రి నారాయణ తాజాగా ఇచ్చిన హామీతో సీఆర్‌డీఏ స్థాయిలో తదుపరి ప్రక్రియ కదలికలోకి వస్తుందనే ఆశాభావం సొసైటీ ప్రతినిధుల్లో వ్యక్తమవుతోంది. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న హౌసింగ్ స్కీమ్‌కు ప్రభుత్వ స్థాయిలో పరిష్కారం లభిస్తుందని వారు ఆశిస్తున్నారు.

మంత్రి నారాయణను కలిసిన వారిలో అమరావతి జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి పాటిబండ్ల నాగ శ్రీనివాస్, వ్యవస్థాపక కార్యదర్శి చావా రవి,ది పయనీర్ చీఫ్ ఆఫ్ బ్యూరో డాక్టర్ రవి కుమార్ బొప్పన, ది హిందూ డిప్యూటీ ఎడిటర్ తిరువాయిపాటి శ్రీనాథ్, , హన్స్ ఇండియా రెసిడెంట్ ఎడిటర్ శ్యామ్ సుందర్,ఆంధ్ర ప్రభ చీఫ్ ఆఫ్ బ్యూరో నేరెళ్లకుంట గోపి, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ రెసిడెంట్ ఎడిటర్ మల్లేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టులు కృష్ణారావు, రామకృష్ణ (ఢిల్లీ) పాల్గొన్నారు.

# చైర్మన్ మోర్ల సుప్రజ మురళి ఆధ్వర్యంలో వర్చువల్ ప్రోగ్రాం

- ఉత్సాహంగా వీక్షించిన టిడిపి నాయకులు.
- బుచ్చిరెడ్డిపాలెంమున్సిపల్ నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్చైర్మన్ మోర్ల సుప్రజ మురళి ఆధ్వర్యంలో వర్చువల్ ప్రోగ్రాం.
- ఉత్సాహంగా వీక్షించిన టిడిపి నాయకులు.

**నెల్లూరు, సెప్టెంబర్ 23, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

బుచ్చిరెడ్డిపాలెంమున్సిపల్ నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ కి 45 కోట్లు నిధులు మంజూరు చేస్తానన్న విషయం మనందరికీ తెలిసిందే. అయితే సీఎం వర్చువల్ ప్రోగ్రాం లో బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ లోని ఓ కళ్యాణ మండపంలో వర్చువల్ ప్రోగ్రాం మోర్ల మురళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మోర్ల సుప్రజా మురళి, పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, నగర కమిషనర్ చినబాబు, మెప్మా సీఈవో నర్మద మరియు కౌన్సిలర్లు, మహిళలు పెద్ద ఎత్తున విచ్చేశారు. చంద్రబాబు నాయుడు మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.22 కోట్లు నిధులను వర్చువల్‌గా కుప్పంలో విడుదల చేసినందుకు ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి సీఎంకు, ధన్యవాదాలు తెలిపారు. బుచ్చిలో నాయకులు అధికారులతో కలిసి వర్చువల్‌గా సీఎం ప్రోగ్రాం వీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, వివిధ అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రుల సహకారంతో బుచ్చికి నిధులు మంజూరు కావడం సంతోషమన్నారు. ఈ నిధులతో బుచ్చిరెడ్డిపాలెం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం



పార్టీ నాయకులు శేషయ్య, టంగుటూరు మల్లికార్జునరెడ్డి, వింజం రామానాయుడు, వైస్ చైర్మన్ ఎరటపల్లి శివకుమార్ రెడ్డి, నస్రీన్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమం విజయవంతం చేసిన అందరికీ చైర్మన్ మోర్ల సుప్రజా మురళి ధన్యవాదాలు తెలిపారు.

శాఖ మంత్రి పొంగూరు నారాయణ బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ కి 45 కోట్లు నిధులు మంజూరు చేస్తానన్న విషయం మనందరికీ తెలిసిందే. అయితే సీఎం వర్చువల్ ప్రోగ్రాం లో బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ లోని ఓ కళ్యాణ మండపంలో వర్చువల్ ప్రోగ్రాం మోర్ల మురళి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మోర్ల సుప్రజా మురళి, పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, నగర కమిషనర్ చినబాబు, మెప్మా సీఈవో నర్మద మరియు కౌన్సిలర్లు, మహిళలు పెద్ద ఎత్తున విచ్చేశారు. చంద్రబాబు నాయుడు మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.22 కోట్లు నిధులను వర్చువల్‌గా కుప్పంలో విడుదల చేసినందుకు ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి సీఎంకు, ధన్యవాదాలు తెలిపారు. బుచ్చిలో నాయకులు అధికారులతో కలిసి వర్చువల్‌గా సీఎం ప్రోగ్రాం వీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, వివిధ అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రుల సహకారంతో బుచ్చికినిధులుమంజూరుకావడం సంతోషమన్నారు. ఈ నిధులతో బుచ్చిరెడ్డిపాలెం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శేషయ్య, టంగుటూరు మల్లికార్జునరెడ్డి, వింజం రామానాయుడు, వైస్ చైర్మన్ ఎరటపల్లి శివకుమార్ రెడ్డి, నస్రీన్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం చేసిన అందరికీ చైర్మన్ మోర్ల సుప్రజా మురళి ధన్యవాదాలు తెలిపారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం ,సెప్టెంబర్,24, 2026

# ప్రగడవరంలో ఘనంగా శ్రీ అంకమ్మ తల్లి వినాయకుడి ఊరేగింపు: 10 రోజులు పూర్తి చేసుకున్న ఉత్సవాలు



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్23**

చింతలపూడి: ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామంలో వినాయక చవితి వేడుకలు ఎంతో భక్తిశ్రద్ధలతో,ఉత్సాహభరితవాతావరణంలోకొనసాగుతున్నాయి. గ్రామంలోని శ్రీ అంకమ్మ తల్లి ఆలయం, మనపురం ప్రాంతం వద్ద కొలువుదీరిన వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామ పురవీధుల్లో స్వామివారి శోభాయాత్ర (ఊరేగింపు) వైభవంగా సాగింది.

ఈ సందర్భంగా నిర్వహించిన గణపతి ఉత్సవాలు నేటితో విజయవంతంగా 10వ రోజుకు చేరుకున్నాయి. భక్తుల కోలాహలం, డప్పు వాయిద్యాలు, యువకుల నృత్యాల నడుమ వినాయకుడి ఊరేగింపు కన్నులపండువగా సాగింది. గ్రామంలోని మహిళలు, భక్తులు స్వామివారికి హారతులు పట్టి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# నిశ్చితార్థ వేడుకలలో శ్రీకాంత్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 23**



లక్కిరెడ్డిపల్లె మండలం రెడ్డివారిపల్లె లో జరిగిన సీపీఐ నియోజక వర్గ నాయకుడు సిద్దిగాళ్ల శ్రీనివాసులు సోదరుడు రమణయ్య కుమార్తె వివాహ నిశ్చితార్థ వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు సిద్ధిగాల్ల శ్రీనివాసులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

# బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలి




**లక్కీరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 23**

బాలల హక్కులు రక్షణ చట్టాలు సహాయ సేవలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని డిసిపియు కౌన్సిలర్ నజీరా, కేసు వర్కర్ పుష్పలత తెలిపారు మిషన్ వాత్సల్య ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లి లో బుధవారం మండల సమైక్య సభ్యులకు కల్పించారు బాల్యవివాహాలు బాల కార్మిక వ్యవస్థ బాలలపై హింస అక్రమ రవాణాను అరికట్టేందుకు అందరూ బాధ్యత వివరించాలని సూచించారు

ఆపదలో ఉన్న పిల్లల కోసం1098 112 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు

# చిన్న వెంకన్న హుండీ ఆదాయం రూ.1.34 కోట్లు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 23 ద్వారకాతిరుమల**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీల ఆదాయాన్ని ఆలయ అధికారులు ప్రమోద కళ్యాణ మండపంలో అత్యంత భారీ భద్రత ఏర్పాట్లు నడుమ ఆలయ అధికారులు హుండీలను బుధవారం తెరిచి లెక్కించారు. గడిచిన 16 రోజులకు రూ.1,34,93,241/- బంగారం 0.139 గ్రాములు, వెండి 1.750 కేజీలు శ్రీవారి కానుకలుగా వచ్చాయన్నారు. చెల్లని పాత రూ. 2,000(2 నోటు)పాత రూ.500 (8నోట్లు) చెల్లని రూ. 8,000/- నోట్లతో పాటు 10 పలు విదేశీ కరెన్సీలు వచ్చాయని ఈవో వెంద్ర త్రినాథరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ సభ్యులు చింతమనేని హనుమంతరావు, సిహెచ్ సుశీల , సిహెచ్. శివకృష్ణ , ఏఈవోలు, సూపరింటెండెంట్లు, ఆలయ సిబ్బంది , ద్వారకాతిరుమల ఎస్సై టి.సుధీర్, పోలీస్ సిబ్బంది,సేవాదళం తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకూ టీడీపీ జోరు.. ప్రజల ముంగిటకే కూటమి పాలన!



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 23;**

మాచర్ల పట్టణంలోని 18వ వార్డు శ్రీనివాసమహల్ పక్కన లైన్ లో "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమంకు భారీ స్పందన లభించింది. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఇంటింటికీ- తెలుగుదేశం" కార్యక్రమం జోరుగా సాగింది. మాచర్ల పట్టణం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మద్దిగపు చిన్న వెంకటరామిరెడ్డి ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను నేరుగా కలుసుకున్నారు. టీడీపీ అందించిన అభివృద్ధి, సంక్షేమం కరపత్రాలను అందిస్తూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించారు.

ప్రచారం కోసం కాదు.ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే గడప తొక్కుతున్న టీడీపీ నాయకులు!

ప్రతి ఇంటికీ వెళ్లి లబ్ధిదారులకు అందుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకోవడంతో పాటు, ఇంకా ఎవరైనా పథకాలకు దూరంగా ఉన్నారా? ఏమైనా సమస్యలు ఉన్నాయా? అనే వివరాలను నమోదు చేసుకున్నారు.

ప్రజల గడప వద్దకు వెళ్లి.. ప్రజల మాట విని.. ప్రజల సమస్యలను పరిష్కారం దిశగా తీసుకెళ్లడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని నాయకులు తెలిపారు.

మాచర్లలో టీడీపీ జోరు..

ప్రతి గడపలో టీడీపీ మాట.. ప్రతి కుటుంబంలో సంక్షేమం.. ప్రజలతో మమేకమే తెలుగుదేశం బలం!. ఈ కార్యక్రమంలో కూటమి యువ నాయకులు మద్దిగపు రాజా రెడ్డి మరియు మేకనబోయిన శ్రీను, పారం వెంకటేశ్వర్లు ,చికెన్ రమణ,గుమ్మ శ్రీను,బొప్పి శ్రీను ,అన్నెం వీరారెడ్డి, మచ్చా వెంకటేశ్వర్లు, మేకనబోయిన గురవయ్య మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరావతి పార్టీ పెదకూరపాడు నియోజకవర్గ ఇన్చార్జి గా.. షేక్ మున్నీర్ ను నియమిస్తూ నవులూరి శివారెడ్డి ఉత్తర్వులు జారీ

**జనసముద్రంన్యూస్, పెదకూరపాడు, సెప్టెంబర్ 23;**

అమరావతి పార్టీ పెదకూరపాడు నియోజకవర్గ ఇన్చార్జి గా షేక్ మున్నీర్ ను నియమిస్తూ అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మున్నీర్ కి వృత్తి రీత్యా పలు వ్యాపారాలు ఉన్నాయి. ఈయన టీడీపీ నుంచి అమరావతి పార్టీ లోకి రావటం జరిగింది. ఈయన ఇన్చార్జి గా నియమితులైన సందర్భంగా పలువురు అభినందనలు తెలియజేశారు. మున్నీర్ నియామకం పట్ల అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.



షేక్ మున్నీర్, అమరావతి పార్టీ పెదకూరపాడు నియోజకవర్గ ఇన్చార్జి.

# అభిమాన హీరోల ఫ్లెక్సీలు.. ప్రయాణికులకు శాపంగా మారుతున్నాయా?

- సీతారాంపురం జాతీయ రహదారిపై ఇదే పరిస్థితి..
- దినదిన గండం గా ప్రయాణికుల ప్రయాణం
- అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?

**నరసాపురం సెప్టెంబర్ 23**
**జనసముద్రం ప్రతినిధి ధనంజయ్**





నరసాపురం మండలం సీతారాంపురం జాతీయ రహదారి ని ఆనుకొని స్వర్ణాంధ్ర కాలేజీ విద్యార్థులు అభిమాన హీరోల పుట్టినరోజులు, సినిమా విడుదలలు తదితర సందర్భాల్లో ఏర్పాటు చేస్తున్న భారీ ఫ్లెక్సీలు ప్రయాణికులకు ఇబ్బందిగా మారుతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతున్నాయి. నిత్యం రద్దీగా ఉండే జాతీయ రహదారి పక్కన, కూడళ్ల సమీపంలో నాణ్యత లోపంతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో వాహనదారులకు ఏ సమయాన్ని ఉప్పు సంభవిస్తుందో అనే ఆందోళన చెందుతున్నారు.

ఈ వ్యవహార దారుణతో వాహనదారులకు దృశ్యమార్గం కొంతమేరకు అడ్డంకిగా మారే పరిస్థితి కనిపిస్తోంది. అభిమానాన్ని చాటుకునేందుకు ఏర్పాటు చేసే ఫ్లెక్సీలు ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా ఉండేలా నిబంధనల ప్రకారం ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ, సీతారాంపురం జాతీయ రహదారిపై ఈ విషయంలో పర్యవేక్షణ కొరవడిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ముఖ్యంగా రాత్రి వేళల్లో భారీ ఫ్లెక్సీలు, వాటిని ఏర్పాటు చేయడం వలన వాహనదారుల దృష్టిని మరల్చేఅవకాశంఉందనిప్రయాణికులుచెబుతున్నారు. అభిమానుల సంబరాలు ఒకవైపు ప్రజల భద్రత మరోవైపు అన్న విషయాన్ని అధికారులు పరిగణనలోకితీసుకోవాలనికోరుతున్నారు.

జాతీయ రహదారిపై ప్రయాణికుల భద్రతకు ఆటంకంకలిగించే ఫ్లెక్సీలను గుర్తించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటిని తొలగించాలని స్థానికులు, వాహనదారులు సంబంధితఅధికారులను కోరుతున్నారు.

# బెస్ట్ మనీ గోల్డ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు









**భీమవరం సెప్టెంబర్ 23 జనసముద్రం ప్రతినిధి ధనంజయ్**

98 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన బెస్ట్ మనీ గోల్డ్ ఆంధ్రప్రదేశ్ లోని 11వ బ్రాంచ్ ను మన భీమవరం పట్టణంలో ప్రారంభించుకోవడం అభినందనీయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం జెపి రోడ్డులోని మలబార్ గోల్డ్ ఎదురుగా బెస్ట్ మనీ గోల్డ్ నూతన బ్రాంచ్ ను బుధవారం ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ లో సుమారు 300 బ్రాంచ్ లతో ఉన్నా బెస్ట్ మనీ గోల్డ్ ఆంధ్రప్రదేశ్ లో 11వ బ్రాంచ్ ఈ ప్రాంతంలో ప్రారంభించారని, అభివృద్ధి చెందుతున్న భీమవరం పట్టణానికి ఎన్నో కార్పోరేట్ సంస్థలు తరలివస్తున్నాయని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. బెస్ట్ మనీ గోల్డ్ జిఎం సెల్వన్, స్టేట్ హెడ్ మధు, సబ్ హెడ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇప్పటి వరకు తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ లో సుమారు 300 బ్రాంచ్ లతో ఉన్నాయని, 11వ బ్రాంచ్ ను భీమవరంలో ప్రారంభించుకున్నామని అన్నారు. తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి మార్కెట్ ధరకే అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ బండి రమేష్, వబిలిశెట్టి రామకృష్ణ, మైనార్టీ కార్పోరేషన్ డైరెక్టర్ షబీనా బేగం, కారుమూరి సత్యనారాయణ మూర్తి, ఆకుల కృష్ణ, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నివారణలో యువత పాత్ర కీలకం,

**లక్కీరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 23**






ఎయిడ్స్ వ్యాధి నివారణలో యువతపాత్ర కీలకమని నలంద పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు.బుధవారం స్థానిక నలంద విద్యానికేతన్ హై స్కూల్ నందు ఆంధ్ర ప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సూచనలతో పి.సి.ఎస్.ఎస్.టి.ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ .ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మాదక ద్రవ్యాలకు,చెడువ్యసనాలకు,యువత లోనుకాకుండా ఉండాలనివాటి వల్ల జరిగి అనర్థాలను వివరించారు. అనంతరం పి.సి ఎస్.ఎస్.ప్రాజెక్ట్ ఓ,ఆర్, డబ్ల్యు,ఎస్, నిమ్రా మాట్లాడుతూ ఎయిడ్స్ తో పాటు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధులువాటి నివారణ కండోమ్ ఉపయోగం హెచ్,ఐ,వి,యాక్ట్ 2017,ఏ,ఆర్,టి,మందులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి సేవలు ,వివరిస్తూ వైరల్ లోడ్ నియంత్రణ సాధించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఓ,ఆర్, డబ్ల్యు,ఎస్,నిమ్రా ,పాఠశాల ఉపాధ్యాయులు,రమణ,ఖాసీం,అహమ్మద్ భాషా,తదితరులు పాల్గొన్నారు.

# ఎత్తిపోతల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఐటీడీఏ పీవో







**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23:**

ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఎత్తిపోతలను ఐటీడీఏ శ్రీశైలం ప్రాజెక్టు అధికారి వెంకట స్వామి నాయుడు బుధవారం నాడు ఆకస్మికంగా సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న భోజన, వసతి సౌకర్యాలను పరిశీలించారు. పాఠశాలకు సరఫరా అవుతున్న నిత్యావసర సరుకుల నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు.

అనంతరం విద్యార్థినుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రధానోపాధ్యాయురాలు జి. దుర్గా భవాని కి సూచించారు. పాఠశాలలో సేవలందిస్తున్న ఆరోగ్య సిబ్బందితో మాట్లాడి, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు.

విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన పీవో , వారి విద్యా స్థాయిని తెలుసుకున్నారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులకు భవిష్యత్ లక్ష్యాలు, చదువుపై ప్రత్యేక సూచనలు చేశారు.

అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై, బోధనా విధానంలో మెరుగులు, విద్యా ప్రమాణాల పెంపుపై పలు సలహాలు, సూచనలు అందించారు.

ఈ కార్యక్రమంలో జీసీ డీఎం వి. శ్రీనివాసులు , ప్రధానోపాధ్యాయురాలు జి. దుర్గా భవాని , పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# 10వ వార్డు లో జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 23;**



అభివృద్ధి ప్రధాత, మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాలు మేరకు "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం మాచర్ల పట్టణంలోని 10వ వార్డులోని గౌడ కాలనీ నందు మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య పాల్గొని కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలను వివరిస్తూ.. పథకాలు అందనివారు వాళ్ల వివరాలను రాసుకొని, అందేలా చేస్తామని వార్డులోని ప్రజలతో మమేకమవుతూ, వారి సమస్యలను తమ సమస్యగా భావించి చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు జంధ్యాల సత్యనారాయణ, వార్డ్ వైస్ ప్రెసిడెంట్ బత్తుల భవాని శంకర్, వేముల మంగమ్మ, చల్లా నాగమణి, మల్లెల శివ శంకర్, బత్తుల చెన్న, సత్తు నారాయణ, చల్లా హనుమంతరావు, చల్లా వెంకటేశ్వర్లు, పీట్ల రామాంజి, 95వ బూత్ ఇంచార్జ్, బత్తుల చెన్నకేశవులు, బిజెపి టౌన్ వైస్ ప్రెసిడెంట్ కేతావత్ శివ శంకర్ నాయక్, రాము నాయక్ మరియు వార్డులోని కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని పదో వార్డు 63వ బూత్ ఇంచార్జ్ షేక్‌జానీ భాష తెలియజేశారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో తహసీల్దార్ నాగార్జున పర్యటన




**నరసాపురం సెప్టెంబర్ 23 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
తుఫాను ప్రభావంతో తీరప్రాంతమైన నరసాపురం మండలం వేములదీవి, బియ్యపు తిప్ప , చిన్న లంక, పీఎం లంక గ్రామాలను భారీ వర్షాల దృష్ట్యా క్షేత్రస్థాయిలో పర్యటించి రెవెన్యూ ఇన్స్పెక్టర్, విఆర్ఓ, వీఆర్ఏ లకు ఆదేశాలు జారీ చేసినట్లు తహసిల్దార్ తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన తుఫాన్ సెంటర్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోని ప్రభావంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున చెట్లు కూలడం కరెంటు స్తంభాలు కూలడం వర్షపు నీరు చేరడం వంటి సంఘటనలు జరిగిన యెడల తక్షణమే స్పందించే విధంగా ఆదేశాలు ఉన్నతాధికారులు జారీ చేశారు. అవసరమైతే ముంపు ప్రాంతాల ప్రజలను ప్రభుత్వ పాఠశాలలు లేదా తుఫాను షెల్టర్ లకు తరలించి ఆహార సదుపాయాలను కల్పించాలని ఆదేశించినట్లు నరసాపురం ఎమ్మార్వో ఈ నాగార్జున తెలిపారు.

# గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు





- **ముగిసిన వినాయక చవితి ఉత్సవాలు**
- **పోలీసులు బందోబస్తు నడుమ**
- **ప్రత్యేక ఊరేగింపులతో నిమజ్జనాలు**
- **భారీగా పాల్గొన్న కమిటీ సభ్యులు,మహిళలు, గ్రామస్తులు**

**మొగల్తూరు సెప్టెంబర్ 23 జన సముద్రం ప్రతినిధి ధనుంజయ్**
వినాయక చవితి ఉత్సవాలు ముగింపు సందర్భంగా మొగల్తూరు మండలంలో గణనాథుల నిమజ్జన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాలు, ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. డప్పులు, మేళతాళాలు, భక్తుల జైజై నినాదాల మధ్య గణనాథులను ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై ఊరేగించారు. యువత, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిమజ్జన ఊరేగింపులో సందడి చేశారు. గణపతి బప్పా మోరియా అంటూ భక్తులు నినాదాలు చేస్తూ గణనాథులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఉత్సవాల సందర్భంగా పలు ప్రాంతాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. చివరి రోజు నిమజ్జనంతో మండపాల వద్ద నెలకొన్న సందడి ముగిసింది. భక్తులు తమ ఇష్టదైవమైన గణనాథుడికి వీడ్కోలు పలుకుతూ వచ్చే ఏడాది మరింత వైభవంగా ఉత్సవాలు జరగాలని ఆకాంక్షించారు. నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా సంబంధిత అధికారులు, పోలీసు సిబ్బంది తగిన ఏర్పాట్లు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భక్తులు నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించారు.

## జిల్లా ఆర్యవైశ్య మీడియా కమిటీ వైస్ చైర్మన్ గా ఓరుగంటి చెన్నకేశవరావు నియామకం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 23;**
వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 204 ఏ రీజనల్ ఛైర్మన్ గా, సేవలందిస్తున్న ఓరుగంటి చెన్నకేశవరావును పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ వైస్ ఛైర్మన్ గా నియమిస్తూ, పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చెందోలు వికేఎస్ ప్రకాష్ రావు నియామక పత్రాన్ని అందజేశారు. 2026 నుండి 2028 వరకు రెండు సంవత్సరాలు పదవిలో కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. పదవీకాలంలో ఆర్యవైశ్య సంఘం ఆశయ సాధన కోసం ఆర్యవైశ్యులను చైతన్యపరిచే విధంగా పనిచేయాలని చెన్నకేశవరావుకు ప్రకాష్ రావు సూచించారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యుల ఆర్థిక, సామాజిక, రాజకీయ వైభవాన్ని పెంపొందించి, ఆర్యవైశ్యులను జాగృతం చేయడంలో త్రికరణ శుద్ధిగా కృషి చేయాలన్నారు. చెన్నకేశవరావు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం మీడియా కమిటీ వైస్ చైర్మన్ గా తనను ఎంపిక చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. చెన్నకేశవరావును పలువురు ఆర్యవైశ్యులు, జర్నలిస్టులు, పట్టణ ప్రముఖులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## శరవేగంగా శ్రీ కొండలమ్మ ఆలయాభివద్ధి




- **రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రశంసలు..**
- **చైర్మన్ మోహన్‌ను ప్రోత్సహించిన మంత్రి ఆనం**

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.23.**
మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ ఆలయాభివద్ధి శరవేగంగా జరుగుతుందని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రిఆనం రామనారాయణరెడ్డి ప్రశంసించారు. బుధవారం దేవాదాయ మంత్రి ఆనంను ఆ దేవస్థాన చైర్మన్ ఈడే మోహన్‌తో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొడాలి రామరాజు మర్యాద పూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేశారు. చైర్మన్ మోహన్ తమ ధర్మకర్తలతో కలిసి చేస్తున్న ఆలయాభివద్ధిపై మంత్రి ఆనం ప్రోత్సహించారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రోత్సాహంతో చేస్తున్న ఆలయాభివద్ధిని మంత్రి ప్రశంసించారు. తమ ఆలయాన్ని మరింత అభివద్ధి చేసేందుకు తమకు నిధులను కేటాయించాలని మంత్రి ఆనంను చైర్మన్ మోహన్, రామరాజు కోరారు.

# నెత్తుటి ఏరులు పారిన నేలపై... నేడు జలకళతో కళకళలాడుతున్న నాగులేరు!

- **వర్షాలతో పొంగిపొర్లుతున్న నాగులేరు**
- **చూడటానికి తరలివస్తున్న ప్రజలు**
- **చారిత్రక నాగులేరును అభివృద్ధి చేస్తే పర్యాటక ఆకర్షణే!**



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, సెప్టెంబర్ 23:**
ఇటీవల కురిసిన వర్షాలతో కారంపూడి నాగులేరు జలకళను సంతరించుకుంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న నీటితో నాగులేరు అంచెలంచెలుగా పెరుగుతూ పొంగిపొర్లుతోంది. నిండుగా ప్రవహిస్తున్న నాగులేరు అందాలను చూసేందుకు స్థానిక ప్రజలు ఆసక్తిగా తరలివస్తున్నారు.

**పల్నాటి వీరుల చరిత్రకు సాక్ష్యమైన నేల**
పల్నాటి వీరుల సమరగాథలో కారంపూడికి ప్రత్యేకమైన చారిత్రక స్థానం ఉంది. నాటి సమరయోధులు సంచరించిన ఈ నేల ఎన్నో చారిత్రక సంఘటనలకు సాక్ష్యంగా నిలిచింది. యుద్ధాల జ్ఞాపకాలను తనలో దాచుకున్న ఈ ప్రాంతంలోని నాగులేరు నేటికీ ఆ చరిత్రకు మౌన సాక్షిగా నిలుస్తోంది.

**నాడు నెత్తుటి ఏరులు...నేడు జలకళతో పరవళ్లు!**
ఒకప్పుడు సమరభూమిగా చరిత్రలో నిలిచిన కారంపూడి నేలపై నేడు వర్షపు నీటితో నాగులేరు పరవళ్లు తొక్కుతుండటం ప్రకృతి అందాలకు అద్దం పడుతోంది. చారిత్రక నేపథ్యంతో పాటు సహజ సౌందర్యం కలగలిసిన ఈ ప్రాంతం స్థానికులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

**అభివృద్ధి చేస్తే... అద్భుత పర్యాటక ప్రదేశం!**
చారిత్రక ప్రాధాన్యత కలిగిన నాగులేరు పరిసరాలను ప్రభుత్వం ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తే ఈ ప్రాంతానికి మరింత వన్నె తీసుకురావచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. నాగులేరు చుట్టూ పార్కు, పచ్చదనం, వాకింగ్ ట్రాక్, సందర్శకుల కోసం సౌకర్యాలు ఏర్పాటు చేస్తే చారిత్రక ప్రదేశంతో పాటు ఆహ్లాదకరమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశం ఉంది.

**చరిత్రకు గుర్తుగా... ప్రకృతికి అందంగా...**
కారంపూడికి నాగులేరు ఒక సహజ అలంకారంగా నిలిచేలా అభివృద్ధి చేయాలి అనే ఆకాంక్ష స్థానికుల్లో వ్యక్తమవుతోంది. చరిత్రను కాపాడుతూ... ప్రకృతిని ఆస్వాదిస్తూ... భవిష్యత్ తరాలకు ఒక అందమైన వారసత్వ ప్రాంతంగా నాగులేరును తీర్చిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

## విజయపురి సౌత్ ప్రభుత్వ పాఠశాలలో గోల్డెన్ స్టార్ అవార్డుల ప్రదానం
## బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ సహకారం




**జన సముద్రం న్యూస్ , పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 23:**
ప్రభుత్వ ఉన్నత పాఠశాల, విజయపురి సౌత్ నందు బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది.
ఈ విద్యా సంవత్సరంలో జరిగిన ఫ్ ఏ 1 పరీక్షల్లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు తరగతుల వారీగా టాప్ 10 ర్యాంకులు సాధించిన 50 మంది విద్యార్థులకు గోల్డెన్ స్టార్ అవార్డ్స్ ను అందజేశారు. విజేతలకు స్టీల్ ప్లేటు మరియు ర్యాంక్ బ్యాడ్జ్ ను బహూకరించి అభినందించారు. అంతేకాకుండా సెప్టెంబర్ నెలకు సంబంధించిన మెయింటెనెన్స్ ఐటమ్స్ ను 20 మంది విద్యార్థులకు రూ.8,000 విలువ చేసే వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న బిగ్ హెల్ప్ సంస్థ చైర్మన్ షేక్ చాంద్ పాషా కి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# స్థానిక సమరానికి సిద్ధం కండి.. కూటమి సత్తా చాటాలి

- **ప్రతిపక్షాల విమర్శలను పట్టించుకోవద్దు**
- **మహిళా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం**

**పెద్దపేట: పోలవరపు లక్ష్మీరాణి**



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పండు బాబు సెప్టెంబర్ 23:**
ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కూటమి నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే సమన్వయంతో పనిచేయాలని టీడీపీ నాయకురాలు పోలవరపు లక్ష్మీరాణి పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి కూటమి బలం, ఐక్యత ఏంటో ఎన్నికల్లో చూపించాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి పార్టీ శ్రేణులు ప్రజలతో మమేకమై ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని అన్నారు.
స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని లక్ష్మీరాణి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలు చేసే విమర్శలు, ఆరోపణలను పట్టించుకోకుండా ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు.

**డీఎస్సీపై వైసీపీ రాద్ధాంతం**
డీఎస్సీ అంశంపై వైసీపీ చేస్తున్న విమర్శలను లక్ష్మీరాణి తప్పుబట్టారు. ఈ అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకునేందుకే ప్రతిపక్షం రాద్ధాంతం చేస్తోందని ఆరోపించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందని చెప్పారు. వాస్తవాలను ప్రజలకు వివరించకుండా రాజకీయ విమర్శలకు దిగడం సరికాదన్నారు.
ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రతిపక్షాల విమర్శల కంటే ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలే ముఖ్యమని అన్నారు. పార్టీ శ్రేణులు ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించాలని సూచించారు.

**మహిళా అభివృద్ధికి ప్రాధాన్యం**
కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని లక్ష్మీరాణి పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరింత ముందుకు వెళ్లేలా ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళల ప్రయాణ సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిదేనని చెప్పారు.
మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల అనేక కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గిందన్నారు. విద్య, ఉద్యోగాలు, వ్యాపార అవసరాల కోసం మహిళలు స్వేచ్ఛగా ప్రయాణించే అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు.

**ఐక్యంగా ముందుకు**
స్థానిక ఎన్నికల్లో కూటమి శ్రేణులంతా ఐక్యంగా పనిచేయాలని లక్ష్మీరాణి కోరారు. వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి పార్టీ ప్రయోజనాలు, ప్రజా సమస్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి కూటమి నాయకులు సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందన్నారు.
ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారి సమస్యలను తెలుసుకోవాలని చెప్పారు. స్థానిక ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రతి నాయకుడు, కార్యకర్త చురుకుగా పనిచేయాలని పోలవరపు లక్ష్మీరాణి పిలుపునిచ్చారు.

## హాజీ సర్వర్ 351వ జయంతి వేడుకలు.




**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.23.**
మండలంలోని ఉలవలపూడిలో తానీషా ప్రభువు హయాంలో దర్గా నిర్మించిన గురువు 'సయ్యద్ హాజీ సర్వర్ సయ్యా' 351వ జయంతి ఉత్సవాల వేడుకలను బుధవారం నిర్వహించారు. జోరువానలో సైతం ఈ వేడుకల్లో అధికసంఖ్యలో ముస్లింలు, భక్తులు పాల్గొన్నారు. హాజీ సర్వర్ జీవ సమాధి వద్ద ముస్లిం మహిళలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నసమారాధనను చేపట్టారు. వర్షంలో సైతం అధికసంఖ్యలో విచ్చేసి హాజీ సర్వర్ బాబా వారి అన్న ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో దర్గా ముజీవర్(గురువు) కుదరతుల్లా షరీఫ్, దర్గా కమిటీ మెంబర్ మహ్మద్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## ఐమాక్స్ లైట్ ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ నాయకులు వడ్త్యా రమేష్



**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 23: డిండి :-**
నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని తన సొంత గ్రామమైన సింగరాజుపల్లిలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు వడ్త్యా రమేష్ నాయక్ సొంత ఖర్చుతో ఐమాక్స్ లైట్ ను ఏర్పాటు చేయించారు.బుధవారం ఈ ఐమాక్స్ లైటును స్థానిక సర్పంచ్ వడిత్య వాలి శ్రీను నాయక్ ప్రారంభించి,గ్రామ ప్రజలకు వెలుతురు నింపారు.

# బాణసంచా దుకాణాల్లో రెవెన్యూ అధికారులు,

## పోలీస్ , అగ్నిమాపక శాఖ సంయుక్త తనిఖీలు

**జన సముద్రం న్యూస్ ,సెప్టెంబర్ 23**
**పల్నాడు జిల్లా ప్రతినిధి.:**

దీపావళి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో అరకు ప్రాంతంలోని బాణసంచా దుకాణాల్లో రెవిన్యూ అధికారులు,పోలీస్ మరియు అగ్నిమాపక శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా దుకాణాలకు సంబంధించిన లైసెన్సులు, నిర్వహణ ప్రమాణాలు, భద్రతా చర్యలను అధికారులు పరిశీలించారు. ప్రతి దుకాణంలో అగ్నిమాపక పరికరాలు, ఇసుక బస్తాలు, నీటి వసతి తప్పనిసరిగా ఉండాలని



సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా నిల్వ చేసిన బాణసంచా, అనుమతి లేకుండా విక్రయిస్తున్న దుకాణాలపైచర్యలుతీసుకుంటామనిహెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ.. ప్రజల భద్రత దృష్ట్యా నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు ఉంటాయని, రద్దీ ప్రాంతాల్లో, నివాస గృహాల మధ్య బాణసంచా దుకాణాలు నిర్వహించరాదని తెలిపారు.

అగ్నిమాపక శాఖ అధికారులు మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలో దుకాణదారులకు అవగాహన కల్పించామని, ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే 101 కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఈ తనిఖీల్లో రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# తుఫాన్ ప్రభావంతో జిల్లాలో విస్తారంగా వర్షాలు

- ప్రజలను అప్రమత్తం చేస్తున్న అధికారులు.
- ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు

**భీమవరం సెప్టెంబర్ 23 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

తుఫాన్ ప్రభావంతో పశ్చిమగోదావరి జిల్లాలో వాతావరణం మారి పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు, రహదారులు, నీటి నిల్వ ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో అధికారులకు సమాచారం అందించాలని సూచిస్తున్నారు. తుఫాన్ ప్రభావం దృష్ట్యా జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలకు శ్రీకారం చుట్టింది. పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లను



ఏర్పాటు చేసింది. రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్, పోలీస్, విద్యుత్, నీటిపారుదల తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

అవసరం లేని ప్రయాణాలను తగ్గించుకోవాలని, వాగులు, కాలువలు, చెరువుల వద్దకు వెళ్లవద్దని



హెచ్చరించారు.

మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్ళకూడదని ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్‌లను సంప్రదించాలని కోరారు. తుఫాన్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తూ, ఎలాంటి విపత్కర పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు.

# వెలిగొండ నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ వెంటనే చెల్లించాలి

## శాంతియుత నిరసనకారుల అరెస్టులను ఖండించిన డాక్టర్ షేక్ మహబూబ్ వలి

**మార్కాపురం, సెప్టెంబర్ 23 (జన సముద్రం న్యూస్)**

వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు చెల్లించాల్సిన ఆర్‌అండ్‌ఆర్ (ఆర్ & ఆర్) ప్యాకేజీని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమిస్తున్న నిర్వాసితులకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి అన్నారు.

మార్కాపురం పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో బుధవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తరఫున డాక్టర్ షేక్ మహబూబ్ వలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 22న వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ చెల్లించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద శాంతియుతంగా నిరసన చేపట్టిన సీపీఐ(ఎం) నాయకులను పోలీసులు అరెస్టు చేసిన తీరును ఆయన ఖండించారు. శాంతియుతంగా



నిరసన తెలిపే ప్రజలు, నాయకుల పట్ల బలవంతపు చర్యలకు పాల్పడటం సరికాదని అన్నారు.

డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ, ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేకుండా వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసిత గ్రామాలను ఖాళీ చేయించారని ఆరోపించారు. ఇప్పటివరకు కేవలం 20 శాతం కుటుంబాలకు మాత్రమే ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అందిందని, మిగిలిన కుటుంబాలకు కూడా వెంటనే ప్యాకేజీ అందించాలని డిమాండ్ చేశారు.

నిర్వాసిత కుటుంబాలకు ముందుగానే ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, ఇళ్ల పట్టాలు అందించి ఉంటే వారు సంతోషంగా పునరావాస ప్రాంతాలకు వెళ్లేవారని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనాలపై దృష్టి పెట్టడం కంటే నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వెలిగొండ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు కలిసి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఐ, సీపీఐ(ఎం), ఆమ్ ఆద్మీ పార్టీతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొని వెలిగొండ నిర్వాసితుల సమస్యలు, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ చెల్లింపులపై చర్చించారు

# సెప్టెంబర్ 30లోగా పంట నమోదు, ఈ-కేవైసీ పూర్తి చేయాలి

## రైతులకు మండల వ్యవసాయ అధికారి సజ్జా మనోహర్ సూచన

**అర్ధవీడు, సెప్టెంబర్ 23 (జన సముద్రం న్యూస్)**

రైతులు సాగు చేసిన పంటలను ఈ నెల 30లోగా నమోదు చేయించుకోవడంతో పాటు ఈ-కేవైసీ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సజ్జా మనోహర్ సూచించారు.

బుధవారం దొనకొండ, పెదకందుకూరు గ్రామాల్లో నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో రైతులతో ఆయన మాట్లాడారు. పంట నమోదు, ఈ-కేవైసీ పూర్తయితేనే పంట బీమా, పంట నష్టపరిహారం తదితర ప్రభుత్వ ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

**ఫార్మర్ ఐడీ తప్పనిసరి**

భూమి కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ ఐడీ పొందాలని మనోహర్ సూచించారు. ప్రధానమంత్రి కిసాన్ పథకం 24వ విడత నగదు జమ కావాలంటే ఫార్మర్ ఐడీ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఫార్మర్ ఐడీ లేని రైతుల వివరాలను అన్ని రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించినట్లు పేర్కొన్నారు.



సంబంధిత రైతులు వెంటనే రైతు సేవా కేంద్రాలను సంప్రదించి ఫార్మర్ ఐడీ పొందాలని సూచించారు. రానున్న రోజుల్లో ధాన్యం కొనుగోలు, సబ్సిడీపై విత్తనాలు, ఎరువుల పంపిణీ తదితర వ్యవసాయ పథకాల్లో ఫార్మర్ ఐడీకి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు.

**చిరుధాన్యాల సాగుపై దృష్టి**

ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు చిరుధాన్యాల సాగుపై దృష్టి సారించడం ప్రయోజనకరంగా ఉంటుందని వ్యవసాయ అధికారి పేర్కొన్నారు. రబీ సీజన్‌లో మొక్కజొన్నను విత్తనోత్పత్తి కోసం కాకుండా



వాణిజ్యపరంగా సాగు చేస్తే ప్రభుత్వం ద్వారా నేరుగా కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని వివరించారు. సజ్జ, కొర్ర తదితర చిరుధాన్యాలను సాగు చేసే రైతులకు ప్రభుత్వం నుంచి విత్తనాలు, పురుగుమందులు, సూక్ష్మ పోషకాలు, ప్రోత్సాహకాలు అందించే అవకాశం ఉందన్నారు. వ్యవసాయ శాఖ అందిస్తున్న పథకాలు, సాంకేతిక సూచనలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రసంగి, గ్రామ ఉద్యాన సహాయకులురంగనాయకులు,రైతులుపాల్గొన్నారు..

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# విస్తారంగా వర్షాలు



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.23.**

మండల వ్యాప్తంగా వాయుగుండ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా బుధవారం విస్తారంగా వర్షాలు కురిశాయి. ఈ వర్షాల కారణంగా పల్లపు ప్రాంతాలతో పాటు రోడ్లు జలమయంగా మారాయి. ఆరుబయటకు రావాలంటే ప్రజలు అంతగా సాహసించలేకపోయారు. ఒకవేళ బయటకు వచ్చినా...జర్కిన్లు, రెయిన్ కోట్లు, టోపీలు, గొడుగులను ఆశ్రయించారు.

# ద్వారకాతిరుమల మల్లేశ్వరాలయంలో

## వైభవంగా లక్ష్మీ గణపతి హోమం

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 23 ద్వారకాతిరుమల**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఉపాలయమైన శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామివారి ఆలయంలో మహాగణపతి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా బుధవారం ఆలయంలో లక్ష్మీ గణపతి హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు చేపట్టారు. లోక కల్యాణార్థం, భక్తుల సర్వార్థ సిద్ధి కోసం నిర్వహించిన ఈ హోమంలో పలువురు భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.హోమం అనంతరం పూర్ణాహుతి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. దీంతో ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది.

# గుడ్లవల్లేరు ఎస్.ఐగా సురేష్‌బాబు



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.23.**

మండల సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా కొండపల్లి సురేష్‌బాబు విధుల్లో చేరనున్నారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్.ఐ ఎన్.వి.వి.సత్యనారాయణ ఉయ్యూరు రూరల్ మండలానికి బదిలీపై వెళ్లారు. అదే పోలీస్‌స్టేషన్‌లో ఎస్.ఐగా పని చేసిన సురేష్‌బాబు గురువారం గుడ్లవల్లేరు పోలీస్‌స్టేషన్‌లో విధులు చేపట్టనున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

# గణేష్ నిమజ్జనం సమయంలో చాలా

## జాగ్రత్తగా ఉండాలి : శివారెడ్డి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, సెప్టెంబర్ 23;**

వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన గణేషుడి నిమజ్జనం సమయంలో ప్రతి ఒక్కరూ చాలా జాగ్రత్తగా ఉండాలని అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి విజ్ఞప్తి చేశారు. నిమజ్జనం సమయంలో పోలీసు అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎలాంటి ప్రమాదకర సంఘటనలు జరగకుండా పోలీసు వారు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. నీటిలో లోతు ఎక్కువగా ఉన్న చోటుకు యువత వెళ్ళకూడదని సూచించారు.



నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల,
సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

# విజయవంతంగా ముగిసిన వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు

## లడ్డూ కొబ్బరికాయ శాలువా వేలంపాటల్లో విజేతలకు బహుమతులు



**జన సముద్రం న్యూస్ । నల్లగొండ । నాంపల్లి । సెప్టెంబర్ 23**

నాంపల్లి: దేవత్ పల్లి గ్రామంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించి విజయవంతంగా ముగించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన వేలంపాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. లడ్డూ ప్రసాదం వేలంపాటలో ముదిగొండ శివ రూ.4,516కు విజేతగా నిలిచారు.కొబ్బరికాయ వేలంపాటలో ముదిగొండ చందు రూ.1,716కు శాలువా వేలంపాటలో పోలేపాక అభిలాష్ రూ.416కు విజేతలుగా నిలిచారు.

ఈ సందర్భంగా విజేతలకు నిర్వాహకులు అభినందనలు తెలిపారు.గ్రామంలో భక్తులు యువత మహిళలు చిన్నారులు ఉత్సవాల్లో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.దీంతో దేవతపల్లి గ్రామంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య ఆనందోత్సాహాలతో ముగిశాయి.

జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
తాజా వార్తలకోసం మా వెబ్‌సైట్ మరియు
యూట్యూబ్ ఛానల్‌ను సందర్శించండి
మరియు సబ్‌స్క్రైబ్ చేసుకోండి
94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram